విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 21, జూన్ 2024 — 8 పేజీలు

మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణ అభివృద్ధిపై పురపాలక కార్యాలయం నందు కమీషనర్ రఘునాథ రెడ్డి, ఇంజనీరింగ్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులతో గురువారం ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణంలో ఆగిన అభివృద్ధి పనులు, కూరగాయల మార్కెట్ ఇతర రోడ్లు, కాలువలు, పారిశుధ్య పనులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ అవినీతి అధికారులు ఎవరన్నది తమకు తెలుసు అని, తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ఆస్తులను, స్థలాలను గుర్తించి నివేదిక అందించాలని కమీషనర్‌ను ఆదేశించారు. అదేవిధంగా పట్టణంలో పారిశుధ్య వ్యవస్థ అధ్వాన పరిస్థితుల్లో ఉందని తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఇంజనీరింగ్ -7లో

మున్సిపల్ చైర్మన్ పీఠంపై ఆది గురి ?

పార్టీ ఫిరాయించేందుకు సిద్ధమవుతున్న మున్సిపల్ కౌన్సిలర్
పట్టు నిలుపుకునేందుకు వైసిపి పాట్లు - చైర్మన్ రేస్ లో నలుగురు కౌన్సిలర్లు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మల మడుగు మున్సిపల్ చైర్మన్ పీఠం పై కూటమి గురి పెట్టిందని, త్వరలోనే జమ్మలమడుగు చైర్మన్ మార్పు తప్పదని ప్రజలు చర్చించుకుంటున్నారు. చైర్మన్ మార్పు పై జమ్మలమడుగు పట్టణంలోని ఇరు పార్టీలకు చెందిన రాజకీయ నాయకుల్లో జోరుగా చర్చ సాగుతోంది. గత మున్సిపల్ ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 18 మంది కౌన్సిలర్లను గెలుచుకొని చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. ఈ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ కేవలం 02 స్థానాలకే పరిమితం అయింది. రాష్ట్రంలో 2024 జరిగిన సార్వత్రిక ఎన్నికలలో 164 స్థానాలు సాధించి తెలుగుదేశం పార్టీ కూటమి భారీ విజయం సాధించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం 11 స్థానాల్లో సాధించడంతో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు డీలపట్టారు. ప్రస్తుతం మారిన రాజకీయ సమీకరణలో భాగంగా జమ్మలమడుగు మున్సిపల్ చైర్మన్ మార్పు తధ్యమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నెల 18 న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 02 వైకాపా కౌన్సిలర్లు మినహా అందరూ హాజరయ్యారు. కౌన్సిలర్లుగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి తమ వార్డుల్లో ఎలాంటి అభివృద్ధి పనులకు నోచుకోకపోవడంతో కేవలం కౌన్సిలర్లు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయామని మదనపడుతున్నారు. వార్డుల్లో ప్రజలు తమపై ఎంతో విశ్వాసంతో గెలిపించారని కానీ ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేని నిస్సహాయక పరిస్థితులలో కౌన్సిలర్లు మిగిలిపోయారు. దీంతో జమ్మలమడుగు మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపించాలంటే ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డికే సాధ్యమవుతుందని కౌన్సిలర్లు ఒక అభిప్రాయానికి వచ్చినట్లు కనిపిస్తుంది. వీరందరూ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి నాయకత్వంలో పనిచేసేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.దాదాపుగా కౌన్సిల్ లో ఉన్న వైకాపా మెజార్టీ సభ్యులు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. వైకాపాకు చెందిన 12 మంది కౌన్సిలర్లు పార్టీ ఫిరాయించేందుకు సిద్ధంగా ఉన్నారని కూటమి నేతలు బాహాటంగా చెబుతున్నారు. వీరిలో కొందరు వైకాపా అధిష్టానం పై అసంతృప్తి వ్యక్తపరుస్తుంటే మరికొందరు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై వ్యతిరేకతతో పార్టీ ఫిరాయిస్తున్నట్లు వినికిడి. వైసిపి పార్టీ మనుగడ సాధించడం కష్టమని భావించిన మరికొందరు తమ రాజకీయ భవిష్యత్తును కోల్పోవడం ఇష్టం లేక పార్టీ మారెందుకు సిద్ధమవుతున్నారు. ఈ వ్యవహారాన్ని గమనిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నష్ట నివారణ చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా వైకాపా కౌన్సిలర్లను కలిసి భరోసా ఇచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. అలాగే కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ప్రత్యక్షంగా ఈ వ్యవహారాన్ని చక్క పెట్టేందుకు రంగంలోకి దిగినట్లు వైసిపి నేతలు చెబుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి పార్టీ ఫిరాయిస్తున్న కౌన్సిలర్లలో దాదాపు నలుగురు చైర్మన్ రేసులో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. చైర్మన్ పీఠం అధిరోహించేందుకు కౌన్సిలర్లు పైరవీలు జోరుగా కొనసాగిస్తున్నారు.

ప్రమాదపుటంచున

వాటర్ ట్యాంక్

- శిధిలావస్థలో చేరిన వైనం
- ఐదు రోజులుగా అందని నీరు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మెయిన్ వాటర్ ట్యాంక్ శిథిలావస్థలకు చేరి ప్రమాదానికి పొంచి ఉంది. మండల పరిషత్ కార్యాలయం వద్ద 2003 సంవత్సరం మండల కేంద్ర పరిధిలో ఉన్న కాలనీలకు రక్షిత మంచినీరు అందించేందుకు ట్యాంక్ ని ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ నుండి ప్రభుత్వ కార్యాలయాలు, మెయిన్ రోడ్, ప్రభు నగర్, గవర్నమెంట్ హాస్పిటల్ సమీపంలోని వీరనారాయణపురం మెయిన్ వరకే దివ్యలాంగుల కాలనీకి రక్షిత మంచినీరు అందిస్తున్నారు. కానీ వాటర్ ట్యాంక్ కి ప్రమాదానికి పొంచి ఉండడంతో ఆఫీస్ వద్ద ఉన్న ఓవర్ ట్యాంకి ఎప్పుడు ప్రమాదానికి గురవుతాదో మొత్తం శిధిలావస్థలో పిల్లర్స్ పెచ్చులంతా వూడి కడ్డీలు బయటపడటంతో బరువుకు వాటర్ ట్యాంకు కూలెందుకు సిద్ధంగా ఉందని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. మరమ్మత్తులు పనులు లేదంటే కొత్త ట్యాంక్ ని ఏర్పాట్లు చేయాలని నిర్మాణం చేపట్టాలని జోరు వర్షం వచ్చిన పెద్ద గాలి వీచిన వాటర్ ఓవర్ నిలువ ఉంచిన కూలిపోయేందుకు సిద్ధంగా ఉందని అధికారులు, ప్రజా ప్రతినిధులు వాటర్ ట్యాంక్ పై దిష్టిపెట్టాలని అప్పటి పంచాయతీ రాజ్ నిధులతో వాటర్ ట్యాంక్ ను కడప పార్లమెంట్ -7లో

నేనూ కళాశాలకు పోతా

విద్యార్థులకు పుస్తకాలు, ఏకరూప దుస్తులు
-ప్రభుత్వ నిర్ణయంతో సరికొత్త ఆశలు -ఇంటర్ విద్యార్థుల ఆనందం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జూలై 15వ తేదీ నాటికి పాఠ్య, రాత పుస్తకాలు, బ్యాగులు ఇవ్వాలని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి (విద్య) ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మంత్రి విద్యాశాఖా ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆదేశించారు. ఇంటర్మీడియేట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇచ్చేందుకు కొత్త ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. త్వరలో అవి అందుబాటులోకి రానున్నాయి. దీంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. సాధారణంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే వారిలో ఎక్కువ మంది పేద కుటుంబాల నుంచి వచ్చిన వారే. గతంలో వీరికి ఏటా ప్రభుత్వమే పుస్తకాలు అందించేది. 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఆ ఏడాది మాత్రమే అందించి అనంతరం నిలిపివేసింది. దీంతో ఆర్థికస్థోమత లేని విద్యార్థులకు బహిరంగ మార్కెట్‌లో పుస్తకాలు కొనుగోలు చేయడం ఇబ్బందిగా మారగా, కొందరు పుస్తకాలు లేకుండానే చదువులు సాగించిన పరిస్థితి నెలకొంది. ఇంకొందరు పూర్వ విద్యార్థుల నుంచి తీసుకొని నెట్టుకొచ్చారు. తెదేపా హయాంలో 2018 ఆగస్టులో ప్రభుత్వం కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. దీంతో విద్యార్థుల సంఖ్య పెరిగింది. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేది. రోజంతా కళాశాలలో ఉండి చదువుపై దృష్టి సారించేవారు. ఇంటర్ విద్యార్థులకు ప్రస్తుత ప్రభుత్వం 12 రాత పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, సంచి అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎర్రగుంట్ల ప్రాంతంలో రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఇక్కడ వివిధ కోర్సుల్లో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరు బహిరంగ మార్కెట్‌లో ఒక ఏడాదికి పుస్తకాలు కొనుగోలు చేయాలంటే సుమారు. రూ.7వేలు వెచ్చించాల్సి ఉంది. ప్రభుత్వ నిర్ణయంతో పేద విద్యార్థులకు ఆర్థికంగా వెసులుబాటు కలగనుంది.

రెవెన్యూ ఉద్యోగుల సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-గాలివీడు: ప్రజలకు నిరంతరం అందుబాటులో వుంటూ అత్యుత్తమ సేవలందిస్తున్న రెవెన్యూ ఉద్యోగుల సేవలు అభినందనీయని తాసీల్ధార్ శ్రీనువాసులు పేర్కొన్నారు. గురువారం స్థానిక తాసీల్ధార్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 1786 జూన్ 20న రెవెన్యూ బోర్డ్ ను ఏర్పాటు చేసిన సందర్భంగా రెవెన్యూ దినోత్సవం జరుపుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. అనంతరం రెవెన్యూ రికార్డులు, అడంగల్, 1-బి ప్రభుత్వ, దేవాదాయశాఖ, వక్ఫ్ భూముల వివరాలు డిస్‌ప్లే చేయడంతో పాటు సంబంధిత విషయా లపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఉద్యోగ విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగులను సన్మానం చెయ్యడంతో పాటు తమ విధులు, సేవల్లో అత్యుత్తమ పనితీరు కనబర్చిన రెవెన్యూ ఉద్యోగులను ప్రశంసాపత్రంతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ఆర్.ఐ బాలాజీ, సర్వేయర్ తిమ్మారెడ్డి,రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

కబాడ్డి పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన రెడ్డి ప్రసాద్

విశాలాంధ్ర- రామాపురం: అన్నమయ్య జిల్లా రామాపురం మం డలం నల్లగుట్ట పల్లి పంచాయతీ బీసీ కాలనీకి చెందిన గంప రెడ్డి ప్రసాద్ జాతీయ కబాడీ పోటీల్లో బంగారు పతకం సాధించాడు. జమ్మూ కాశ్మీర్లో లోని ఎంఏ స్టేడియంలో నాలుగవ వైఎస్పిఏ నేషనల్ ఛాంపి యన్షిప్ 2024 లో అబ్బో 19 విభాగంలో ఈ నెల 11. 12. 13. తేదీలలో జరిగిన కబడి పోటీలలోరెడ్డి ప్రసాద్ ప్రథమ స్థానం గెలుపొంది గోల్డ్ మెడల్ సాధించాడు. వాటితోపాటు ప్రశంస పత్రా లు అందుకున్నారు. బంగారు పతకం సాధించడం పట్ల దండ్రు లు గంప నాగేంద్ర. బంధువులు మండల ప్రజలు అభినందించారు.

22న అవధూత నారాయణస్వామి 75 వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని సుద్దమల్ల పంచాయతీ ఓబుల్ రెడ్డి గారి పల్లి లో వెలసిన శ్రీ అవధూత నారాయణ స్వామి 75వ ఆరాధన మహెూత్సవం కార్యక్రమం శనివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. శనివారం ఉదయం అభిషేకం మహాగణపతి స్వస్తి పుణ్య వాచనం. మండపారాధన పూజ. రుద్రాభిషేకం. మహా మంగళహారతి. తీర్థ ప్రసాదాలు. అన్నదాన కార్యక్రమం నిర్వహింపబతయని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం లక్కిరెడ్డిపల్లి కు చెందిన శివ సాగర్ కోలాటం భజన నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. ఆరాధన ఉత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సద్గురువుల కృపకు పాత్రులకావాలని కోరారు.

ఎమ్మెల్యే చైతన్యను కలిసిన నాయకులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డిని గురువారం ఎర్రగుంట్లకు చెందిన పలువురు కూటమి నాయకులు కలుసుకొని శుభాకాంక్షలు తెలుపడంతో పాటు దుశ్శాలువలు, పూల మాలలతో చైతన్యను సత్కరించారు. ఈ సందర్భంగా చైతన్య ప్రతి ఒక్కరినీ పేరు పేరున ఆప్యాయంగా పలుకరించి యోగక్షేమాలు తెలుసుకోవడంతో పాటు కరచాలనం చేశారు. అనంతరం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు కమిటీ మాజీ వైస్ చైర్మన్ మల్లు గోపాల్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

మంత్రి గొట్టిపాటి రవితో బిటెక్ రవి బేటీ

విశాలాంధ్ర-పులివెందుల: విజయవాడ సెక్రటరియేట్ లోని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవితో కడప జిల్లా పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అలియాస్ బిటెక్ రవి గురువారం బేటీ అయ్యారు. ఈ సందర్బంగా పులివెందుల నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు బిటెక్ రవి ఈ సందర్బంగా వెల్లడించారు.

పాత కడప దళితుల భూముల సమస్య పరిష్కరించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పాత కడప దళితులకు కేటాయించిన భూముల వివాదాస్పదంగా తయారైన నేపథ్యంలో వాటిని పరిశీలించిన రాయల సీమ కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి బృందం. గురువారం పాత కడప దళితులతో కలిసి ఆ ప్రాంతం పరిశీలించటం జరిగింది. ఈ సందర్భంగా రాయల సీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి కి దళితులు వాళ్ళ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాత కడప దళితులకు 2005 లో అప్పటి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 919/1 సర్వేనెంబర్ ను సబ్ డివిజన్ 1145,1146 లల్లో 7 మంది దళితులకు 1.5 ఎకరాల వ్యాపారం 10.85 సెంట్లు ప్రభుత్వ భూమిని పాత కడప దళితుల పేరా ఇవ్వటం జరిగింది అని ఆయన అన్నారు. అప్పటి నుండి సాగులో ఉన్న భూములను కొంతమంది అగ్రకులాల వారు దౌర్జన్యంగా ఆ భూమి మాది అని ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారని దళితులైన వీరు ఆ ప్రాంతానికి రానీయకుండా చేస్తున్నారని ఆయన అన్నారు. వీటిపై అనేక దఫాలుగా గత ప్రభుత్వ అధికారులకు ఆ భూమి దళితులది అని చెప్పినా కూడా సమస్యను పరిష్కరించకుండా తాస్కారం చేయ దం తగదని ఆయన అన్నా రు. భూమి దళితులదైతే ఆ భూమి ఇంకొకరు చేసు కోవటం ఏమిటని ఆయన ప్రశ్నించారు! వెంటనే భూములు చేసుకుంటున్నా వారిని ఆపాలని డిమాండ్ చేశారు. సంవత్సరాల తరబడి ఆఫీసుల చుట్టూ దళితులను తిప్పుకోవటం అంటే వాళ్లు దళితులు కాబట్టే ఈ రకమైన వివక్షత చూపిస్తున్నారని ఆయన ఆరోపించారు. తక్షణమే దళితులకు సంబంధించిన భూముల సమస్యను పరిష్కరించి వాళ్లకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయల సీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి మక్బూల్ బాషా ఖాసిం రాయలసీమ ట్రేడ్ యూనియన్ నాయకులు గంగన్న అజయ్ దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం నాయకులు వెంకటేష్ ఓబులేష్ ఓబయ్య బాధితులు పాల్గొన్నారు.

ఏరువాక సాగారో అన్నో చిన్నన్న

నేడు ఏరువాక పౌర్ణమి

విశాలాంధ్ర-పులివెందుల: ఏరువాక సాగారో అన్నో చిన్నన్న..నీ కష్టమంతా తీరును రో రన్నో చిన్నన్న అన్న పాట వింటే ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశ గుర్తుస్తుంది. ఏరువాక పౌర్ణమిని రైతుల పండుగ అని పిలుస్తారు. పౌర్ణమి రోజున ఎద్దులను పూజించడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో సాగించే సేద్యాలను ఏరువాక సేద్యాలు అని అంటారు. ఈ సేద్యాలు రైతులకు మిక్కిలి ఉపకరిస్తాయి. ఏడాది పొడవునా సాగించే పంటలకు ఏరువాక సేద్యాలు ఎంతో ఉపయోగపడ తాయని రైతులు చెబుతున్నారు. ప్రాచీన కాలం నుంచి ఏరువాక సేద్యాలతో వ్యవసాయానికి రైతులు శ్రీకారం చుడతారు. ఈ దశలోనైరుతీ పవనాల వల్ల కురిసే వర్షాలకు పంట పొలాలు పదునెక్కడంతో దుక్కులకు అనుకూలంగా ఉంటుంది రైతులు వెల్లడిం చారు. ఏడాదిలో శ్రావణమాసం, కార్తీకమాసం, మాఘమాసంలలో వచ్చే పౌర్ణమితో పాటు ఉగాది అనంతరం వచ్చే పౌర్ణమిని కూడా అదే తరహాలో వేడుకలు జరుపుకోవడం పరిపాటి. ఈ క్రమంలో శుక్రవారం పౌర్ణమి రానుంది. ప్రకృతి కూడా సహకరిం చింది. రుతుపవనాలు కూడా కరుణించాయి. ఏరువాక సేద్యాలకు అన్నీ అనుకూలించడంతో రైతుల్లో ఆనందం కనిపిస్తోంది. ఒకప్పుడు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న ఏరువాక పౌర్ణమి వేడుకలు నేడు మచ్చుకైనా కనిపించలేదు. ముఖ్యంగా ఏరువాక పౌర్ణమిని రైతుల పండుగగా భావిస్తారు. ఏరు అంటే నాగలి అని వాక సాగించడం కలిపి ఏరువాక అని పిలుస్తారు. జేష్ట శుద్ధ పౌర్ణమి రోజున రైతులు, కార్మికులు, కర్షకులు ఎంతో ఈ పౌర్ణమి వేడుకలను జరుపుకోవడం ఆనవాయితీ. ఇదే రోజున వ్యవసాయ పనిముట్లను భక్తిశ్రద్ధల తో అలంకరించి వాటికి పూజలు నిర్వహిస్తారు. వర్ష రుతువు ప్రారంభంలో వచ్చే ఈ పండుగ వేళ దుక్కులకు ప్రాధాన్యతనిస్తారు. విష్ణుపురాణం, బౌద్ధజాతక కథల్లో ఈ పండుగకు సంబంధించిన ప్రస్తావన ఉందని పెద్దలు చెబుతున్నా రు. పూర్వపు కపివస్తు నగరంలో శుద్ధోధన మహా రాజు రైతులకు బంగారు నాగళ్లను బహుకరించినట్లు కథ వాడుకలో ఉంది. హలకర్మ పేరిట అరకపూజ, మేడిని ఉత్సవం పేరిట భూమి పూజ, వృష సౌబాగ్యం పేరిట పశువుల పూజ నిర్వహించడం ఈ పండుగ విశిష్టతకు అద్దంపడుతుంది. మెతుకుపెట్టి జాతికి బతుకు నిచ్చే రైతే దేశానికి రాజు అని పిలవడం ఇక్కడ నుంచే ప్రారంభమైందని పెద్దలు చెబుతున్నారు. దీని బట్టి చూస్తే దేశ సౌభాగ్యానికి రైతులు పునాదిరాళ్లు అంటారు. రైతులేనిదే రాజ్యంలేదు అంటూ మహానుభావులు ఎంతో మంది వారి మనసు లో మాటను వ్యక్తీకరించారు. నేటి నవీనయుగంలో రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పుడూ బాగుపడదని కూడా మేధావులు చెబుతుంటారు. ఎంతో ప్రాచుర్యం పొందిన ఏరువాక పౌర్ణమి వంటి వేడుకలు కాలగమ నంలో కనుమరుగైపోవడం మన దురదృష్టకరం. ప్రాచీన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే ఇలాంటి వేడుకలు పునరావృతమయ్యేందుకు కృషి చేస్తారని ఆశిద్దాం.

తులసిరెడ్డిని కలిసిన టీ కాంగ్రెస్ నేతలు

విశాలాంధ్ర-వేంపల్లి: తెలంగాణా రాష్ట్రం ఖమ్మం, నల్గొండ జిల్లా లకు చెందిన కాంగ్రెస్ నాయకులు దినేష్ రెడ్డి,సతీష్, గణేష్, ఉపేంద్ర, యూనిష్ లు గురువారం వేంపల్లి లో కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మెన్ డా . నరెడ్డీ తులసి రెడ్డిని కలిశారు. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో రాజకీయ పరిస్థితిపై, కాంగ్రెస్ పార్టీ పటిష్టత గురించి చర్చిం చారు. .కాంగ్రెస్ పార్టీ గంగా నదీ లాం టిదని, దేశానికి ఎంతో అవసర మని తులసి రెడ్డి అన్నారు. ప్రస్తుత పరిస్థితిలో రాజనీతిజ్ఞుడు, దార్శని కుడు రాహుల్ గాంధీ నాయకత్వం అటు దేశానికి, ఇటు కాంగ్రెస్ పార్టీకి ఎంతో అవసర మని తులసి రెడ్డి వారికి వివరించారు. ఉభయ తెలు గు రాష్ట్రాల ప్రజలు ఒకరికొకరు సహకరించు కుం టూ ప్రగతి పథంలో పయనించాలని తులసి రెడ్డి ఉద్బోధించారు.

కచ్చితమైన సమాచార సేకరణ జరగాలి

విశాలాంధ్ర-గాలివీడు: పాఠశాల్లో విద్యార్థులకు సంభందించి ఖచ్చితమైన సమాచార సేకరణతో పాఠశాల డేటాను నిర్వహించడానికి, వర్గీకరించడానికి,విశ్వసనీయ డేటా బేస్ ను రూపొందించడానికి ఉపరియుక్తంగా ఉంటుందని ఎంఈఓలు పిల్లి నాగరాజు, శ్రీనువాసులు పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో యూ డై ప్లస్ మీద మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాలతో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల సంబంధిత వివరాలను యూ డైస్ ప్లస్ డేటాను ఆన్లైన్లో పొందుపరచడం ద్వారా పాఠశాలల పనితీరు,పర్యవేక్షణపై నియంత్రణ వుంటుందన్నారు.

కబ్జాకు గురైన స్థలాలను స్వాధీనం చేసుకోవాలి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని కబ్జాకు గురైనటువంటి స్థలాలను మున్సిపల్ అధికారుల స్వాధీనం చేసుకొని కబ్జాదారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మున్సిపల్ స్థలాలను కబ్జా చేసుకుని వాటిని వ్యాపార అవసరాలకు ఉపయోగించుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారే తప్ప వాటికి పన్నులు చెల్లించే పాపాన ఏ ఒక్కరు కూడా పోలేదన్నారు. ఇవన్నీ మున్సిపల్ అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులు కూడా కళ్ళుండి గుడ్డి వారిలా వ్యవహరించడం దుర్మార్గమైన విషయం అని తెలిపారు. పెద్ద పసుపుల రోడ్డు. పాత బస్టాండ్ సర్కిల్. ముద్దనూరు రోడ్డు వివిధ వార్డులలో స్థలాలన్నీ కబ్జా గురయ్యాయని వాటిని వెంటనే మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకొని కబ్జాదారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

CHANGE OF NAME

MALLAKUNTLA SAMBA SIVA REDDY (AADHAR No: XXXX XXXX 3205)S/o Ramagangi Re dd y, D.No.4-57,Bhumayyagari Palli, Meedipentla, Vemula, YSR Kada pa Dist., AP- 516 349. I here by declared name from **MALLAKUNTLA LOKENATH REDDY** to **MALLAKUNTLA LOKNATH REDDY** (Aadhar No: 8073 7016 5936) S/o **MALLAKU NTLA SAMBA SIVA REDDY** in all recor ds such as Aadhar, Birth Certificate, SSC Marks Memo and Study records.

ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శాఖ లో నీ మునిసిపల్ ప్రైమరీ ఉర్దూ స్కూల్ ఒక్కల్ పేట లో ముక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ హెడ్ టీచర్ మరియు ఎస్ టీ యు కడప జిల్లా కార్యాదర్శి ఎస్ నజీబుల్లా మాట్లాడుతూ ప్రతి మనిషి తమ జీవితంలో కనీసం ఒక ముక్క అయినా నాటి పర్యావరణ పరిరక్షణ కోసం అందరు తొడు పడాలి అని అన్నారు. ఆధునిక ప్రపంచంలో నిత్య జీవితంలో మనం పర్యావరణ కాలుష్యం నివారణ కోసం ఖచ్చితంగా ముక్కలు నాట్టాలిసిన అవసరం ఉంది అనీ మరియు గ్లోబల్ వార్మింగ్, హీట్ వేవ్ వల్ల, ముక్కల ను నరకడం వల్ల రోజు రుజుకి ఓజోన్ లేయర్ తగ్గిపోతుంది అని అన్నారు. అందరు భూమి నీ మరియు పర్యావరణ నీ కాపాడిసిలిన బాధ్యత గా, తమ విధి గా ముక్కలు నాటి, వాటి సంరక్షణ కు సహకరించాలినీ అన్నారు. హ్యుమెన్ రేషియో ప్రకారం మన భారత దేశం లో ప్రతి వ్యక్తి కి కనీసం 28 ముక్కలు అవసరం.ప్రపంచంలో నే రస్సియా దేశం లో ఎక్కువ చెట్లు ఉన్నాయి.రస్సియా దేశం నీ ఆదర్శం గా తీసుకొని మన దేశం లో కూడా చెట్లు పెంచండి అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఎస్ చైర్మన్ సల్మా,సచివాలయం ఎడ్యుకేషన్ సెక్రటరీ రాజేశ్వరి,విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదిని కలిసిన పురపాలిక అధికారులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆది నారాయణ రెడ్డిని ఎర్ర గుంట్ల పురపాలిక అధికారులు మర్యాద పూర్వకంగా కలిశారు. కమీషనర్ రామకృష్ణ, ఆర్ఓ గంగిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్ ఎమ్మెల్యే స్వగ్రామం దేవగుడి చేరుకొని పురపాలికలోని పలు అంశాలపై చర్చించారు. త్వరలో అన్నాక్యాంటీన్ ప్రారం భించనున్న నేపథ్యంలో అక్కడి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సమీపం లో మాంసం దుకాణాలు ఉన్న కారణంగా దుర్వాసన రాకుండా చర్యలు తీసుకో వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అలాగే తాగునీటి సరఫరా విష యంలో నిర్లక్ష్యం ప్రదర్శించరాదని సమస్యలు ఏర్పడితే వెంటనే స్పందించి సరిచేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.

నేడు కోనగవేశ్వరుడుకి పౌర్ణమి శోభ

విశాలాంధ్ర-పులివెందుల: వైయస్సార్ కడప జిల్లా పులివెందుల మండల పరిధిలో వెలసిన కోన గవేశ్వర స్వామి ఆలయంలో పౌర్ణమి వేడుకలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పుష్పగిరి ఓబులరెడ్డి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల మండలం ఈ కొత్త పల్లి గ్రామ పంచాయతీ మోట్నూ తల పల్లి గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ కోనగవేశ్వర స్వామి దివ్యక్షేత్రం నందు మన మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఓఎస్ డి అనిల్ కుమార్ రెడ్డి, భక్తుల సహకారం తో సంవత్సరం పాటు పౌర్ణమి పూజలు చేయు సంకల్పము లో భాగంగా 2022 మే నెల నుంచి పౌర్ణమి పూజలు ప్రారంభించి 2024 మే నెల వరకు అనగా 25 నెలల పాటు పౌర్ణమి పూజలు దిగ్విజయముగా పూర్తిచేసుకొని 2024 జూన్ 25 వ తేదీ శుక్రవారం శివభక్తుల ప్రోత్సాహంతో 26 వ పౌర్ణమి పూజలు సాయంత్రం 5 గం.నుంచి ప్రారంభమావు తాయన్నారు. గణపతి పూజ,ఏకవార పంచామృత రుద్రాభిషేకము పూజా కార్యక్రమములు ఉంటాయాన్నారు. ప్రతిఒక్కరు పూజ కార్యక్రమము లో పాల్గొని స్వామివారి ఆశీస్సులతో మీ ఇంటిల్లిపాది అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆయన కోరారు. రాత్రి 7 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. వివరాలకు.8309041460కు సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అవసరమైన చోట వీధిలైట్లు

విశాలాంధ్ర-పులివెందుల: అవసరమైన ప్రతి చోటా వీధిలైట్లు ఏర్పాటు చేస్తామని మున్సిపల్ కమిషనరు రమణారెడ్డి పేర్కొన్నారు. వార్డు పర్యటనలో భాగంగా ఆయన పట్టణ పరిధిలోని వెలమ వారి పల్లి గ్రామం నందు పర్యటించారు. గ్రామంలో గురువారం ఆయన పర్యటించారు. అక్కడి సమస్యల గురించి ఆ ప్రాంత ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రోడ్ల పై నీరు నిలువకుండా కాలువల ద్వారా వెళ్ళే ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలో పిచ్చి మొక్కలు లేకుండా చేసి శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. గ్రామంలో నీటి సరఫరా గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం నందు కౌన్సిలర్ రంగనాయకులు, పబ్లిక్ హెల్త్ డి. ఈ.సురేంద్ర మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

చిటుక వ్యాధి నివారణకు టీకాలు

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు మండలం లో గొర్రెల్లో సంబవించే చిటుక వ్యాధి నివారణకు టీకాలు చేపట్టినట్లు పశువైద్యాధికారి అమర్ నాథరెడ్డి తెలిపారు. మండ లంలోని యస్ చెర్లోపల్లె గ్రామంలో గురువారం గొర్రెలకి చిటుక వ్యాధి నిరోధక టీకాలు తమ సిబ్బందితో వేయించారు ఈ సందర్భంగా ఆయన నేటి రోజుల్లో గొర్రెలను వృత్తిగా మాత్రమే కాకుండా వాణిజ్య పద్దతిలో పెంచుతున్నారని, అలాగే అధునా తన యాజమాన్య పద్ధతుల్లో కూడా పెంచుతున్నారని తెలిపారు. సాధారణంగా గొర్రెల్లో చాలా రకాలు వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని అవి వైరస్ మరియు బ్యాక్టీరియా వల్ల కావచ్చుని వీటిల్లో చాలావరకు వ్యాధుల యజమాని గుర్తు పట్టి వైద్యం అందించి వాటిని బతికుంటా రన్నారు. కానీ కొన్ని వ్యాధులు గుర్తుపట్టడం చికిత్స అందించే లోపలే గొర్రెలు చనిపోయే అవకాశం ఉందన్నారు. వాటిల్లో చిటిక వ్యాధి ముఖ్యమైనది తొలకరి జల్లులు పడగానే క్లాస్టిడియం అనే బాక్టీరియా విడుదల చేసే విషపదార్థం వల్ల ఈ వ్యాధి వస్తుందన్నారు. చిటుక వేసినంత కాలంలోనే విష పదార్థం విడుదల అవడం వలన జీవాలు చనిపోతా యన్నారు. అందుకే ఈ వ్యాధిని చిటుకు వ్యాధి అంటారన్నారు. ఈ వ్యాధిని ఎంటిరోటాక్సి మియా అని వాడుక భాషలో అయితే గడ్డి రోగం, మెడసారం, వ్యాధి అని రకరకాల పేర్లతో పిలుస్తార న్నారు. అలాగే ఈ వ్యాధితో ఒకేసారి పిడుగుపాటు కు చనిపోయినట్లుగా చనిపోతాయని తెలిపారు. అందుకే ఈ వ్యాధిని నెత్తి పిడుగు వ్యాధి అని కూడా అంటారు. ఈ చిటుకు వ్యాధి జూన్-జూలై మాసాల లో దొరికే పచ్చిక తిన్న జీవాలలో వస్తుందన్నారు. సాధారణంగా చిటుక వ్యాధి లేత వయస్సు ఉన్న దృఢంగా, ఆరోగ్యంగా ఉన్న జీవాలలో, గొర్రెలలో ఎక్కువగా కనిపిస్తుందని వెల్లడించారు. ఇంకా ఎవరైనా మండ లంలో గొర్రెల కాపరులు చిటుక వ్యాధి నిరోధక టీకాలు వేయించాని వారు ఉంటే తప్పకుండా జీవాలకు వేయించుకోవా ల్సిందిగా ఆయన కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది గణేష్, సతీష్, కృష్ణ నితిన్, విద్యావతి పాల్గొన్నారు

బిజెపి పాలనలో పరీక్ష నిర్వహణ సంస్థలు వైఫల్యం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బిజెపి పాలనలో కేంద్ర విద్యా సంస్థలు, పరీక్ష నిర్వహణ సంస్థలు అస్తవ్యస్తంగా, అవినీతిమ యంగా తయారయ్యాయని కాంగ్రెస్ రాష్ట్ర ప్రతినిధి డా.అన్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతికి తావు లేకుండా చేస్తామని ప్రగల్బాలు పలికిన మోడీ ప్రభుత్వం, అవినీతిలో రికార్డులు సృష్టించే దిశగా పయనిస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. దేశ భవిష్యత్తును మార్చగలిగే శక్తి ఉన్న విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిందని ఆయన మండి పడ్డారు. దేశంలో ఎంతో అత్యున్నతంగా భావించే వైద్య విద్యా ప్రవేశ పరీక్ష నీట్, దేశానికే తలమానికంగా భావించే విశ్వవిద్యా లయాల అధ్యాపక నియామక పరీక్ష నెట్, రెండు పరీక్షల నిర్వహణ అవినీతిమయం కావడం కేంద్ర ప్రభుత్వానికి, సిగ్గుచేటని ఆయన దుయ్యబట్టారు. నెట్ పరీక్ష రద్దు చేసిన విధంగానే నీట్ కూడా రద్దుచేసి, అవినీతికి పాల్పడిన వ్యక్తులు, ప్రభుత్వ అధికారులను శిక్షించి వైద్య విద్య విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

అప్పుల బాధతో చేనేత కార్మికులు ఆత్మహత్యలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మన రాష్ట్రంలో రాయలసీమ ప్రాంతం కడప జిల్లా అన్నమయ్య జిల్లా. సత్యసాయి జిల్లా. నంద్యాల జిల్లా. కర్నూలు జిల్లా. తిరుపతి జిల్లా. అనంతపురం జిల్లా. ఇతరుల జిల్లాలు నుంచి నియోజకవర్గం పరిధిలోని మండలాలు ఉన్నాయి. కావున ఈమధ్య కాలంలో గుంత మగ్గలు జీవనోపాధి కోల్పోయిన నేతన్నలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కూలి మగ్గం నేసుకుంటూ జీవనం సాగిస్తూ గుంత మగ్గాలు జరగక అప్పులు ఎక్కువ చేసిన అ ఉన్నప్పులకు వడ్డీలు కట్టలేక మనస్తాపానికి గురై నిన్నటి రోజున రాత్రి ఇంట్లో ఎవరు లేని టైంలో చూసి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడడం జరిగింది. కావున గుంత మగ్గలు జీవనోపాధి కోల్పోయిన నేతన్నలకు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేసి మరియు రానున్న రోజుల్లో ప్రజెంట్ నూతన ముఖ్యమంత్రిగారు మరియు మన రాష్ట్రచేనేత జౌళి శాఖ మంత్రి సబిత మేడమ్ గారు బాధ్యతలు తప్పకుండా మా నేతన్నలకు చేనేత కార్మికులకు పట్లా వెన్నుపోటు పొడవకుడదని అప్పుల బాధతో చేనేత కార్మికుడు ఉరేసుకుని ఆత్మ హత్య చేసుకున్న వారి నేతన్నలు ఆత్మహత్య చేసుకున్నా వారి గొడు మీకు చేనేత జౌళి శాఖ అధికారులకు కనిపించడం లేదా ..మదనపల్లి పట్టణం, నీరుగట్టువారిపల్లిలో మారుతి నగర్ ఓ చేనేత కార్మికుడు అప్పులు బాధ తాళ లేక ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మ హత్య చేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపాదు వెలుగుచూసిన విషాదకర ఘటనపై పోలీసుల కథనం... నీరుగట్టువారిపల్లి లోని మారుతి నగర్ , ఉండగా కర్నూల్ జిల్లా కోడుమూరు పట్టణానికి చెందిన గణేష్ అనే చేనేత కార్మికుడు. కొందరి దగ్గర కొద్ది డబ్బులు అప్పుగా తిసుకొని ఇంకా కొన్ని తయారీ చేసేందుకు మగ్గాలు కోసమే అప్పులు చేసిన మరియు అప్పుల బాధ తాళ లేక జీవితం పై విరక్తి చెందాడు. అర్ధరాత్రి సమయంలో అందరూ నిద్రపోయాక ఉరేసుకుని బలవన్మరణం చెందాడు. రెండవ పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు...అప్పుల భాదలతో చేనేత కార్మికులు ఉరి వేసుకొని ఆత్మహత్యలు ఆ కుటుంబం సభ్యులకు తీవ్ర విషాదాన్ని నింపింది. అన్నమయ్య జిల్లా మదనపల్లె నీరుగట్టువారిపల్లె మారుతి నగర్ లోని గత 15 వ సంవత్సరాలుగా కాపురం ఉన్నారు కావున ఈమధ్య కాలంలో గుంత మగ్గాలు పనులు లేక బిక్కు బిక్కు మంటూ అప్పులు చేసి ఎమీ చేయాలి. దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న చేనేత కార్మికులు తమ సమస్యల్ని పరిష్కరించడం ఇప్పుడు ఉన్న పరిస్థితులని బట్టి ఎమీ చేయాలో అర్థం కావడంలేదు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేయాలి ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీరభాస్కర్ గారు మదనపల్లె పట్టణం నీరుగట్టువారిపల్లె. మారుతి నగర్ కాపురం ఉంటున్నా రామిశెట్టి. రమేష్ బాబు. 50సం"" లో కాపురం ఉన్నటువంటి వారి కుటుంబం సభ్యులకు ఎమీ భయం పడవద్దు అని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీర భాస్కర్ గారు ఆర్ రమేష్ బాబు గారి కుటుంబం సభ్యులతో మాట్లాడి ఉన్నత చేనేత జౌళి శాఖ అధికారులు ఎక్వారి చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి కుటుంబం సభ్యులకు ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. కచ్చితంగా చేనేత కార్మికుల కుటుంబాలకు ఒకొక్క కుటుంబానికి 20/-లక్షలు రూపాయిలు నష్టపరిహారం చెల్లించాలని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీరభాస్కర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం జిల్లా కన్వీనర్ రెబ్బ శ్రీనివాస్. మదనపల్లె కో కన్వీనర్ రమేష్ నాయుడు చేనేత కార్మికులు.షేక్ బాబ్ జాన్. హరి. ప్రసాద్. రత్నమ్మ. శంకరమ్మ. రమాదేవి. తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రెవిన్యూ దినోత్సవం

విశాలాంధ్ర-అట్లూరు: రెవిన్యూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలందించాలని అట్లూరు తహశీల్దార్ వేణుగోపాల్ సిబ్బందికి సూచించారు. మండలకేంద్రమైన అట్లూరు తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రెవిన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. మొదటగా 1786 సంవత్సరంలో భారత దేశంలో రెవిన్యూ బోర్డు ఏర్పడిందన్నారు. నాటి నుంచి నేటి వరకు రెవిన్యూ శాఖ కీలకంగా ఉందన్నారు. అన్ని శాఖల సమన్వయంతో రెవిన్యూ శాఖ ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించ డంతో పాటుగా ప్రకృతి వైపరీత్యాలు సంభావించినా, కరోనా సమయంలో కీలకంగా వ్యవహరించిందన్నారు. ప్రజలను రెవిన్యూ సిబ్బంది కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా వారి పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది రెవిన్యూ దినోత్సవంగా ప్రకటిస్తూ జీఓ నెంబర్ 81 జారీ చేయడం జరిగిందన్నారు. ఆర్ ఐ కరిముల్లా, విఆర్ఓలు దస్తగిరి, దొరబాబు సుబ్బన్న, వెంకటలక్ష్మమ్మ మాట్లాడుతూ రెవిన్యూ శాఖకు ఒక దినోత్సవాన్ని ప్రభుత్వం ప్రకటిం చడం సంతోషంగా ఉందన్నారు. రెవిన్యూ సిబ్బంది ప్రజలతో మమేకమై సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు 24ఐ7 అందుబాటులో ఉండేది రెవిన్యూ శాఖ అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో , జూనియర్ అసిస్టెంట్ వేణు, టైపిస్టు బండయ్య, వీఆర్ఏలు, భాస్కర్ , నాగేశం, వెంకటేష్, గురు, భాషరైతులు, ప్రజలు పాల్గొన్నారు.

మండల గ్రామ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర – బద్వేలు : గోపవరం మండల కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయ, అనుబంధ కార్యక్రమాలు, ఉపాధి హామీ పనులు, ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటలు పెంపకం, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, సీజనల్ వ్యాధులు , పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్, బయోమెట్రిక్ హాజరు తదితర అంశాలపై సమీక్షించడం జరిగింది. పీఎం కిసాన్ నిధులు వారం తర్వాత కూడా అకౌంట్స్ లో జమకాని రైతులు సమీప రైతు భరోసా కేంద్రం లో తగు ఆధారాలు ధ్రువీకరణ పత్రాల తో సంప్రదించాలనీ కోరారు. పీఎం కిసాన్ ఫిజికల్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. మెడికల్ ఆఫీసర్ టిబి టీకాలు, సికిల్ సెల్ అనేమియా గూర్చి వివరించారు. గ్రామ,మండల ప్రొఫైల్స్ తయారు చేసుకోవాలి. సచివాలయం సిబ్బంది కార్యాలయ వేళల్లో ఉండాలి. సమయ పాలన పాటించాలి. తదుపరి వారపు సమీక్షకు అంశాల వారీగా లక్ష్యం, సాధించిన ప్రగతి నివేదిక లతో హాజరు కావాలి. క్షేత్ర స్థాయి పర్యటన లు చేపట్టి ప్రజల అవసరాలను, సమస్యలు గుర్తించి పరిష్కారానికి చొరవ చూపాలి. పాఠ్య పుస్తకాలు,యూనిఫాం,షూస్ బడి పిల్లలకు అందించాలి, డ్రాపౌట్స్ లేకుండా చూడాలి. బడి ఈడు పిల్లలు తప్పని సరిగా బడిలో ఉండాలి.హాజరు శాతం సంతృప్తి కరంగా ఉండాలి. ప్రభుత్వ ప్రయోజనాలు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ ఉద్దేశ్యాలు, లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలి. గ్రామ, మండల సమగ్ర అభివృద్ధికి బాధ్యత గా పని చేయాలి అని మండల ప్రత్యేకాధికారి ఎం నాగరాజ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోడిప్యూటీ తాసిల్దార్ చంద్రలేలా మెడికల్ ఆఫీసర్ వాటర్ డిపార్ట్మెంట్ ఏ ఈ మెడికల్ సిబ్బంది సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రమాదపుటంచుల్లో ప్రభుత్వ విద్యారంగం

– జీవో 117ను రద్దు చేయండి

సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎస్టీయు నాయకుడు పి.రమణారెడ్డి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ప్రభుత్వ విద్యారంగానికి తీవ్ర ప్రమాదకారిగా పరిణమించిన జీవో 117ను రద్దు చేయాలని రాష్టోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణా రెడ్డి నూతన ప్రభుత్వాన్ని కోరారు. గురువారం సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఇ.రామా పురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఏర్పాటు చేసిన సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం అనాలోచితంగా చేపట్టిన పాఠశాలల విలీనప్రక్రియ కారణంగా గ్రామీణ ప్రాంతాలలోని పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలు ప్రభుత్వవిద్యకు దూరమవు తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెం టనే జీవో 117ను రద్దుచేసి ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాలలను యథావిధిగా కొనసాగిస్తామని ప్రస్తుత మానవ వనరుల అభివృద్ధి శాఖ మాత్యులు నారా లోకేశ్ ఇచ్చిన హామీని అమలు చేసేదిశగ్ చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలని, దానికి అనుగుణంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విలీనాన్ని రద్దుచేసి ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు పాత పద్ధతిలో పాఠశాలలు కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాత్రమే పరిమితం చేయడం ద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయవచ్చని తెలిపారు. పన్నెండవ పీఆర్సీ కమీషనర్ ఇటీవల రాజీనామా చేసినందున, నిర్ణీత కాలపరిమితితో నూతన కమీషనర్ ను నియమించి, నివేదిక ఇచ్చేలోగా మధ్యంతర భృతిని ప్రకటించాలన్నారు. పెండింగులో ఉన్న పీఆర్సీ, డి.ఎ, సరెండర్ లీవ్ బకాయిలతో పాటు, పదవీవిరమణ చెందిన ఉపాధ్యాయుల హాఫ్ పేలీవ్ ఎన్ క్యాష్ మెంట్ బిల్లులను వారి ఖాతాలకు జమ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటు సమాంతరంగా తెలుగు, ఉర్దూ మాధ్యమాలను కొనసాగించాలన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ వెలువరించడం శుభపరిణా మమని, నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, నియామకాలు చేపట్టాలని కోరారు. రకరకాల యాప్ లతో సతమతమవుతున్న ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేసి, బోధనేతరపనుల నుండి విముక్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. తదనంతరం గంగాయపల్లె, రెడ్డిపల్లె, తంబళ్లపల్లె, శింగ రాయపల్లె తదితర ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా అసోషియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్వీ. సత్యనారాయణ, జిల్లా కమిటీ కన్వీనర్ కె.వి.సత్యనా రాయణ, జిల్లా కౌన్సిలర్లు కె.శ్రీనివాసులు, మండలశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సి.వెంకటరెడ్డి, బి.ఎన్.వి. ప్రసాద్, రాజు, రమణయ్య, ప్రధానోపాధ్యాయుడు ఎస్. కమాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చౌక దుకాణాల్లో పేదలకు కందిపప్పు పంపిణీకి ఆదేశాలు

కార్డు దారుల్లో ఆనందోత్సవాలు

విశాలాంధ్ర -రాజంపేట: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరుణంలో రేషన్ కార్డు దారులకు తీపి కబురు చెప్పింది. జూలై నుంచి అన్ని రేషన్ దుకాణాల్లో కార్డుదారులకు కందిపప్పును పంపిణీ చేయనున్నారు. గత వైకాపా ప్రభుత్వం పౌర సరఫరాల ద్వారా నిలిపివేసిన కందిపప్పు పంపిణీ తిరిగి ప్రారంభిస్తున్నట్లు ఇటీవల చంద్రబాబు నాయుడు ప్రకటించారు. దీంతో కార్డుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గడిచిన ఏడాదిగా కందిపప్పు సరఫరా ఎక్కడ సక్రమంగా జరగలేదు. పండుగలో సైతం కందిపప్పు లేకుండానే బియ్యం పంచదార పంపిణీ చేసి చేతులు దులుపుకుంది దీంతో కార్డుదారులు ప్రభుత్వ తీరుపై తీవ్రంగా మండిపడేవారు మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టడంతో రేషన్ సరుకులతో పాటు పండగలకు ఇచ్చే సరుకులు పంపిణీ జరుగుతాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 2014- 2019 కాలంలో ఉన్న తెదేపా ప్రభు త్వం అన్ని రకాల నిత్యావసర సరుకులను డిపోల వద్ద కార్డుదారులకు అందించేది .రంజాన్ తోఫా, సంక్రాంతి ,క్రిస్మస్ పేరిట కానుకలు ప్రత్యేకంగా సరుకులను కార్డుదారులకు అందించేవారు. వైకాపా ప్రభుత్వం పగ్గాలు చేపట్టగానే వీటికి చరమగీతం పాడింది. 2019 నుంచి పౌరసర వ్యవస్థను నిర్వీర్యం చేసింది. ఇస్తున్న రేషన్ సరుకుల్లో కోత పెట్టింది .ఇంటింటికి రేషన్ సరుకులు వ్యవస్థను తీసుకువచ్చి బియ్యం పంచదార మాత్రమే సరఫరా చేపట్టింది జిల్లాలో ఉన్న కార్డుదారులందరికీ కందిపప్పును ప్రారంభంలో పంపిణీ చేసేవారు. తదుపరి కందిపప్పు సరఫరాను పూర్తిగా నిలిపివేసింది. ఈ నెల 12న సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో రేషన్ దుకాణాల ద్వారా కందిపప్పు సరఫరా చేయడం లేదన్న విషయాన్ని తెలుసుకొని తక్షణమే పంపిణీ చేయడానికి చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు . దీంతో జూలై నుంచి కందిపప్పు పంపిణీకి అధికారులు చర్యలు చేపడుతున్నారు.

బహిరంగ మార్కెట్లో: బహిరంగ మార్కెట్లో కందిపప్పు కేజీ ధర రూ 180 పైనే పలుకుతుంది చాలామంది పప్పన్నంకు దూరమయ్యారు మళ్ళీ పౌర సరఫరాల ద్వారా కందిపప్పు పంపిణీకి చర్యలు చేపట్టనున్న తరుణంలో పేద మధ్యతరగతి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రోజువారి కూలీలకకు జీతాలు ఇవ్వడంలో బద్వేలు మున్సిపాలిటీ నిర్లక్ష్యం

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ మున్సిపాలిటీలో రెండు సంవత్సరాల క్రితం వర్కర్లకు పని భారం ఎక్కువగా ఉందని 20 మంది వర్కర్లని రోజువారి వేతనం కింద తీసుకోవడం జరిగింది. అయితే గతంలో రెండు నెలలకి లోపల వారికి వేతనాలు ఇచ్చే పరిస్థితి ఉండేది. అయితే ఇప్పుడు ఉన్న అధికారులు వారి వాళ్ల వేతనాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తారు నాలుగు నెలలు లేక ఐదు నెలలు వేతనాలను పెండింగ్ పెడితే వాళ్ళ కుటుంబాలు గడిచే విధానం ఎలా ఉంటుంది అనేది ఇక్కడున్న ఉన్నత అధికారులు ఆలోచించడం లేదు అయితే గతంలో వర్కర్ల జీతాలు వీళ్ళని ఏ పద్ధతిలో తీసుకున్నారు నాకు తెలియదు నాకు తెలిసిన తర్వాత చేస్తాను అని కూడా చెప్పారు. ఇంత నిర్లక్ష్యంగా కార్మికుల పట్ల అధికారులు ఉంటే మాకు ఏమైనా ఉపాధి పరిస్థితి ఏమిటి అని వర్కర్లు వాపోతున్నారు.

ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ వివరణ కోరగా కౌన్సిల్ సమావేశంలో బిల్లు పెట్టామని వీలైనంత తొందరగా కూలీలకు వేతనాలు అందిస్తామని తెలిపారు.

వ్యాసరచన పోటీలకు విశేష స్పందన

విశాలాంధ్ర-వేంపల్లె: యోగా దినోత్సవం పురస్కరించుకుని స్థానిక వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన వ్యాసరచన పోటీలకు విశేష స్పందన లభించింది. స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిత్య జీవితంలో యోగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థినీలకు అవగాహన కల్పిస్తూ వ్యాసరచన పోటీలు,యోగా ఆసనాలు వాటి ఉపయోగాలను తెలిపినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక తల్లి శెట్టి బాలికల జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో దాదాపు 60 మంది విద్యార్థినీలు పాల్గొన్నారు వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు. 200 మంది విద్యార్థినీలకు యోగ అభ్యసన ,యోగ యొక్క ప్రాముఖ్యతను పీ.డి.తేజేంద్ర విద్యార్థినీలకు కులంకషంగా వివరించి నిత్యజీవితంలో యోగ వలన కలిగే లాభాలను తెలియజేశారు .తదుపరి విద్యార్థినీలు మానసిక ధైర్యాన్ని ,మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవచ్చని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఓబుల్ రెడ్డి మరియు డాక్టర్ మల్లేశ్వరమ్మలు ఉద్బోధించారు ఈ కార్యక్రమంలో హెడ్మిస్ట్రెస్ వి.నారాయణమ్మ , తెలుగు అధ్యాపకురాలు ఉషారాణి , పి.ఈ.టి భారతి , రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు ప్రసాద్ ,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఈఓ

విశాలాంధ్ర-రాయచోటి: సంబేపల్లి మండలం ఎర్రగుంట్ల సమీపంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో నాడు నేడు లో భాగంగా జరుగుతున్న పనులను పరిశీలించారు . త్వరితగతిన పనులు పూర్తి చేసి విద్యార్థినులకు అందుబాటులోకి తేవాలని ప్రిన్సిపాల్ పద్మావతిని ఆదేశించారు. విద్యార్థుల చూచిరాతను విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించారా అని అడిగి తెలుసుకున్నారు. రుచికరమైన భోజనాన్ని అందిస్తున్నారా లేదా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని తెలిపారు . ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధిస్తున్న పాఠాలను విద్యార్థులతో కలిసి కూర్చొని విన్నారు విద్యార్థులకు సదలమైన పద్ధతిలో అత్తమయ్యేలా విద్యా బోధన ఉండేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల చుట్టూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా నారా భువనేశ్వరి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - రాజంపేట: నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను గురువారం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు క్యాంపు కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎందరో నిరుపేదలను ఆదుకున్న మాతృమూర్తి భువనేశ్వ రి గారేని, అంతేకాకుండా చంద్రబాబు అరెస్టు సమయంలో కార్యకర్తలకు ధైర్యం నింపుతూ "నిజం గెలవాలి" యాత్ర ద్వారా పార్టీ క్యాడర్ కు ఒక భరోసా తోపాటు,ధైర్యాన్ని నింపారన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,శవనవారి పల్లె సర్పంచ్ ప్రమీల, సీనియర్ నాయకులు కోటయ్య నాయుడు, మండల సీనియర్ నాయకులు జీ.వి సుబ్బ రాజు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, తెలుగుయువత పార్లమెంట్ అధికార ప్రతినిధి సింగన పరశురాం నాయుడు, డాక్టర్ రామారావు,సునీల్ శెట్టి,యువ నాయకులు నాగేంద్ర తులసి,కొల్లావారిపల్లె పవన్ కుమార్ నాయుడు,రామ్మోహన్, శంకర్ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ క్రీడాకారుడిని అభినందించిన ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-రాయచోటి: జాతీయ స్థాయి కబడ్డీ పోటీలో బంగారు పతకం సాధించిన రెడ్డి ప్రసాద్ ను రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. జమ్మూ రాష్ట్రంలో జరిగిన కబడ్డీ నేషనల్ షిప్ ఛాంపియన్ 19 విభాగంలో మన రాష్ట్ర జట్టు తరపున రాయచోటి నియోజకవర్గం రామాపురం మండలం నల్లగుట్లపల్లె బీసి కాలనీకి చెందిన గంప నాగేంద్ర కుమారుడు గంప రెడ్డి ప్రసాద్ ప్రథమ స్థానంలో గెలుపొందారు. ఈ క్రమంలో గురువారం రెడ్డి ప్రసాద్ తన అభిమాన నాయకుడు ప్రసాద్ బాబు ను రాయచోటి పట్టణంలోని ఆయన కార్యాలయంలో కలిసి సాధించిన పతకాన్ని, ప్రసంసపత్రాన్ని చూపించి తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ నేపథ్యంలో రెడ్డి ప్రసాద్ ను ప్రసాద్ బాబు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మన ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని క్రీడాకారునికి ప్రసాద్ బాబు సూచించారు. క్రీడారంగంలో రాణించే విధంగా గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారుల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. క్రీడారంగంలో రాణించే వారికి ప్రత్యేకమైన గుర్తింపుతో పాటు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రసాద్ బాబు అన్నారు.

చదిపిరాళ్లకు ఘనసత్కారం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : విజయవాడలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ప్రజాప్రతినిధుల అభినందన సభలో జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆది నారాయణరెడ్డికి ఘనసత్కారం లభించింది. బీజేపీ నాయకులు దుశ్శాలువలతో ఎమ్మెల్యే ఆదిని సన్మానించి మెమొంటోలు అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆదినారాయణరెడ్డి ప్రసంగించారు.



ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రెవిన్యూ యంత్రాం గా ఎల్లప్పుడు ముందుం డాలని డిఆర్ఓ సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు రెవిన్యూ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ మాట్లాడు తూ...ప్రజా సమస్య లు పరిష్కరించడంలో రెవిన్యూ యంత్రాంగా ఎల్లప్పుడు ముందుండి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు పరిష్కరిం చాలన్నారు. ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చే అర్జీలపై రెవెన్యూ అధికారులు సిబ్బంది వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజా సమస్యలు ఎప్పుడైతే తగ్గుతాయో ఆరోజు రెవిన్యూ వ్యవస్థ పూర్తి స్థాయిలో పనిచేసినట్లని తమ అమూల్యమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. అన్నమయ్య జిల్లాలోని రెవెన్యూ అధికారులందరూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. డిప్యూటీ తహసిల్దార్ నరసింహ కుమార్ మాట్లాడుతూ....జి ఒ నెంబర్ 81ని తీసుకవచ్చి జూన్ 20 న రెవిన్యూ డే గా జరుపుకో వడానికి కృషి చేసిన బొప్పరాజు వెంకటేశ్వ ర్లు, రాష్ట్ర ప్రెసిడెంట్ ఏపీ ఆర్ ఎస్ ఏ జనరల్ సెక్రటరీ రమేష్ లకు జిల్లా రెవిన్యూ సిబ్బంది తరపున కృతజ్ఞతలు తెలిపారు.1953 లో మొదలై ప్రజలకు అందుబాటులో ఉంటూ వారితో మమేకమై వారి కొరకు పని చేసే వ్యవస్థ రెవిన్యూ వ్యవస్థ అన్నారు. కోడి కూయక మునుపే నిద్రలేచి చిమ్మ చీకటి వరకు ప్రజాసేవకే పని చేసే వారే రెవిన్యూ ఉద్యోగులని, జనన, మరణ, కుల ధ్రువీకారణ,రైతుల భూముల ఘనంకాలు నిర్వహిస్తూ పనిచేసే వ్యవస్థ తాహసీల్దార్ వ్యవస్థ అని గుర్తుచేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే సమస్యలపై రెవెన్యూ మరింత మెరుగ్గా పనిచేసి వచ్చే రెవిన్యూ డే లోగా ప్రజా సమస్యల శాతాన్ని పూర్తిగా తగ్గే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖలో ఉత్తమసేవలు అందించిన పలువురు విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో గోవిందు, గ్రామ, మండల, జిల్లా రెవిన్యూ అధికారులు కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి ఉత్సవాలు

భక్తి శ్రద్ధలతో స్వామి ఉత్సవాలు- వైభవంగా భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవం



విశాలాంధ్ర - సుండుపల్లె : మండల పరిధిలోని తిమ్మ సముద్రం దేవలాలమిట్ట వద్ద వెలసిన ఆంజనేయ స్వామి తిరునాళ్ళ ఉత్సవాలలో భాగంగా ప్రతి ఏటా ఏరువాక పౌర్ణమి సందర్భంగా తిరునాళ్ళ ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఈ ఏడాది ఆలయంలోని ఉత్సవాలు స్వామివారికి అర్చకులుచే అభిషేక పూజలు అర్చనలు చేశారు. లయంలోని అంజనేయ స్వామి మూల విరాట్ ను శుద్ధి చేసి పూజలు చేసి పలమాలలతో అలంకరణ చేశారు. తిరునాళ్ళ ఉత్సవాలలో భాగంగా అంజనేయ స్వామి ఆలయం తోపాటు ఆలయంలో ఆంజనేయస్వామి చంద్ర మౌళీశ్వర స్వామి, ఏపూరి అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపావిద్యుత్ దీపాలతో వెలుగుతున్న ఆలయం లతో, మామిడి తోరణాలతో అలంకరించారు.చంద్ర మౌళీశ్వరస్వామి,అక్కడ వున్న వినాయక, పార్వతి, సుబ్రమణ్యస్వామి లకు, ఏపూరి అమ్మవారికి ఆయా ఆలయా లోని పూజారులు పూజలు చేశారు. ఉత్సవాల సందర్భంగా మధ్యాహ్నం రాత్రి భక్తులకు అన్న సంతర్పణ ఏర్పాటుచేశారు. రంగ రంగ వైభవంగా గ్రామోత్సవం: ఆంజనేయ స్వామి తిరునాళ్ళ ఉత్సవాల లో భాగంగా గురువారం రాత్రి తిమ్మ సముద్రం, లగిసెట్టి పల్లె, యల్లంపల్లెలలో సీతా రామచంద్ర, లక్ష్మణ,ఆంజనేయ స్వామి గ్రామోత్సవం నిర్వహించారు. నేడు ఉదయం ప్రత్యేక పూజలు ఆకుపూజ,మహా మంగళహారతి, రాత్రికి చాందిని బండ్లు మొక్కులు తీర్చుకుంటారని ఆలయ ధర్మకర్త ఓబయ్య నాయుడు తెలిపారు.

సమాజంలో అందరినీ సమానంగా చూడాలి

విశాలాంధ్ర -కడప : గౌరవ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కడప మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, కడప ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ సహకారం తో ఈ రోజు స్థానిక కడప ప్రెస్ క్లబ్ నందు జిల్లాలో ఉన్న హిజ్రాలు/ ట్రాంజెండర్ల కు ఆరోగ్య అవగాహనా మరియు రక్త పరిక్షలు అడల్ట్ బీసీజీ, హెచ్ఐవి బి వ్యాక్సిన్ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా విచ్చేసిన గౌరవ ఎస్. బాబా ఫక్రుద్దీన్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జ్ గారు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు గారు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారి యస్. రవిబాబు గారు, ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ ఎస్ బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ, కడప వారు మాట్లాడుతూ ఈ మాసము ట్రాంజెండర్లు గర్వించే నెలగ గుర్తించి పండుగా లాగా చేసుకోవడం సమాజం లో అందరిన్ని సమానంగా ఉండాలని ప్రతిఒక్కరిని కలుపుకోవాలని మరియు న్యాయ సంభందిత సుచనలు, సలహాలు ట్రాం జెండర్ల హక్కులు మరియు విధులు వివరంగా చెప్పడం జరిగింది, ఎటువంటి న్యాయ సంబందమైన వాజ్యాలు కొరకు ఉచిత న్యాయ సేవ సలహా కేంద్రాన్ని సంప్రది న్చాలని కోరడమైనది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు గారు మాట్లాడుతూ హెచ్.ఐ.వి వ్యాధిగ్రస్తులు చట్టం దృష్టిలో అందరు సమానం అని వారికి 2017 సవరణ చట్టం అండగా ఉంటుందని తెలియజేసారు. 2019 లో ట్రాన్స్‌జెండర్ చట్టంలోని ముఖ్య అంశాలు వివరించడం జరిగింది. జిల్లా ప్రోగ్రాం అధికారి భాస్కర్ మాట్లాడుతూ ప్రణాళికాబద్ధ మైన కార్యాచరణ రూపొందించి హెచ్ఐవి బాధితులకు మరియు హెచ్ఐవి బారిన పడుతున్న వారికి ఉచితంగా పరీక్షలు, సేవలు,అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు మరియు స్వచ్ఛంద సంస్థలు. వీహెచ్ఎస్, టింగో, ప్రజాప్రతినిధులు పాజిటివ్ నెట్వర్క్, ఏఆర్టీ సెంటర్స్, వైఆర్‌జి కేర్, జిల్లా ట్రాన్స్‌జెండర్ (హిజ్రాస్) పాల్గొన్నారు. డిస్టిక్ సూపర్వైజర్, డీఏపీసీయూ సిబ్బంది విజయవంతం చేయడం జరిగింది.

విద్యార్థినులకు నగదు బహుమతులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం కె.బుడుగుంటపల్లి గ్రామపంచాయతీలోని జెడ్పి హైస్కూల్ లో 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి లో 567 అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని సయ్యద్ సన కు 3000 వేల రూపాయలు మొదటి నగదు బహుమతి,565 మార్కులు సాధించిన సి అర్చన కు 2000 వేల రూపాయలు రెండవ నగదు బహుమతి కీర్తిశేషులు పాములపాటి సుబ్బానాయుడు జ్ఞాపకార్థంగా ఆయన తమ్ముడు పాముల పాటి సుబ్బరాయుడు నాయుడు గురువారం ఉదయం చిట్వేల్ రోడ్డు లోని ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ లో అందరి సమక్షంలో విద్యార్థుల తల్లిదండ్రుల చేతుల మీదుగా అందజేసి నిజాయతీని చాటుకున్నారు.ఈ సందర్భంగా సుబ్బరాయుడు నాయుడు మాట్లాడుతూ విద్యార్థిని లు బాగా చదువుకుని ఉపాధ్యాయ బృందానికి, హైస్కూల్ కు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు.ప్రధానోపాధ్యాయులు సి.రామయ్య మాట్లాడుతూ విద్యార్థిని లు కష్టపడి బాగా చదివి ప్రయివేట్ హైస్కూల్స్ కు ధీటుగా అత్యధిక మార్కులు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సుజాత, లలితకుమారి, జ్యోతీశ్వరి,ఉజాల, ప్రమీల, ప్రియాంక రాయ్,కిరణ్ జ్యోతి,దీప, విద్యార్థిని తల్లిదండ్రులు, విద్యార్థిని లు తదితరులు పాల్గొని అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని లను అభినందించారు.

ఘనంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పెద్దమండ్యం : మండలంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం తహసీల్దార్ లక్ష్మి నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా రెవెన్యూ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ను మకర తోరణములతో, పూలతో అలంకరించారు, అనంతరం రెవెన్యూ శాఖ లో పదవి విరమణ పొందిన అమీర్ బాషా కు, సీనియర్ వి ఆర్ ఏ టీ చలపతి తికి పూలమాల వేసి, శాలువా తో సన్మానం చేశారు. స్వాతంత్ర్యం రాక మునుపు ఈ స్ట్ ఇండియా పాలకులు 1786 జూన్ 20నరెవిన్యూ బోర్డు ఏర్పాటు చెచారు,రెవిన్యూ బోర్డు ఏర్పాటు చేచి 238ఏళ్ళ తరువాత రెవిన్యూ డే గా ప్రభుత్వం ప్రకటించడం విశేషం అన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమేష్, జూనియర్ అసిస్టెంట్ హర్ష వర్ధన్ రెడ్డి,వి ఆర్ఓలు నవాజ్, జయరాం, నీలిమ, శ్రీరాములు, వెంకటేష్, శ్రీనివాసులు నాయుడు, ఫక్రుద్దీన్, వి ఆర్ ఏ లు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్‌పై హర్షం

చంద్రబాబు, మందకృష్ణ చిత్ర పటాలకు పాలాభిషేకం

విశాలాంధ్ర -మదనపల్లి : వికలాంగుల పెన్షన్ రూ.3వేల నుంచి రూ.6 వేలకు పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం విహెచ్ పిఎస్ చెవిటి మూగ సంఘం సభ్యులు, ఎమ్మార్పీస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు.. పెన్షన్ పెంపుకై పోరాడిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాష చిత్ర పటాలకు పూలు జల్లి, పాలభిషేకం చేసి, స్వీట్స్ పంచి పెట్టారు. విహెచ్ పిఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు షేక్ మౌలాలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్ పి జాతీయ నాయకులు నరేంద్ర బాబు మాదిగ, మౌలాలి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రవి లు మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ పెంపు కై మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేశారన్నారు. ధరలు పెరిగిన నేపథ్యంలో ఇప్పుడిస్తున పెన్షన్ రూ.3వేలు చాలదని, రూ. 6వేలు ఇవ్వాలని మందకృష్ణ మాదిగ విజ్ఞప్తిని, విహెచ్పిఎస్ పోరాటాన్ని ఇప్పుడొచ్చిన ప్రభుత్వం మాన వీయ కోణంలో అర్థం చేసుకుందన్నారు. అధికారం లోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ని నెరవేరుస్తూ పెన్షన్ రూ. 6 వేలకు పెంచడం పట్ల యావత్ వికలాంగుల సమాజం వీరి పట్ల కృతజ్ఞతగా ఉంటుందని, ఇదే స్ఫూర్తితో మరిన్ని వికలాంగుల సమస్యల పరిష్కారానికై మంద కృష్ణ మాదిగ ద్వారా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాలను సాధిస్తామని తెలిపారు. ఇదే స్ఫూర్తితో విహెచ్ పిఎస్ గ్రామ, మండల, జిల్లా స్థాయి నిర్మాణాలను పూర్తి చేసి, వికలాంగులను ఒక బల మైన శక్తి గా మారుస్తామని, చంద్రబాబు, మంద కృష్ణన్న లకు అండగా నిలబడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పిఎస్, చెవిటి మూగ సంఘం నాయకులు చంద్ర, సునీల్, రాజు, సుబ్రహ్మణ్యం, వెంకటేష్, మధు కుమార్, పప్పిరెడ్డి, రమణ, కిరణ్, పద్మనాభం, చంద్రశేఖర్, ఎంఎస్ పి నాయకులు ఆరేటి మోహన్, కో ఇంచార్జి మొపూరి మనోహర్, ఎమ్మార్పీఎస్ నాయకులు రమణ క్రిష్, నాగ, నాగరాజు పాల్గొన్నారు.

సచివాలయ అభివృద్ధితోనే గ్రామ స్వరాజ్యం

విశాలాంధ్ర-మదనపల్లి : గ్రామ స్వరాజ్యం గ్రామ సచివాలయాల పాలనతోనే సాధ్యపడుతుందని రాజం పేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ పేర్కొన్నారు రాచవేటి వారి పల్లి సచివాలయంలో ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి స్థానిక శాసన సభ్యులు ఫోటోలు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కక్ష సాధింపు చర్యలు పాల్గొనకుండా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో వినయముగా ప్రజలకు పనులు చేయడం ద్వారా ఆకట్టుకోవాలని కోరారు గ్రామాలలో ఉన్న సమస్య లను చేర్చడానికి తమ వంతు కృషిని చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధు గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున మండల పార్టీ అధ్యక్షులు రమణ మనోహర్ రెడ్డి నరసింహారెడ్డి భద్ర వెంకటరమణ రాటకొండ మధుబాబు చిన్నం రాజశేఖర్ ఉదయ్ కుమార్ బాబు శంకర తదితరులు పాల్గొన్నారు.

కిషోర్ కుమార్ రెడ్డి గెలుపుపై మోకాళ్లపై మొక్కులు తీర్చుకొన్న మహిళ గౌరీ

విశాలాంధ్ర-పీలేరు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్లేగా గెలుపొందితేమోకాళ్లపై కలియుగ దైవం వెంకటేశ్వరుని మొక్కు కోవడం వార్త ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సంచనం రేపింది.కలికిరి మండలం గుట్ట పాలెం పంచాయతీకు చెందిన మహిళ గౌరీ పీలేరు నియోజకవర్గంలో కిషోర్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించడంతో టీడీపీ వీర మహిళ మోకాళ్లపై మెట్లు ఎక్కి తన మొక్కుబళ్ళు తీర్చుకోంది.గురువారం ఉదయం శ్రీవారి మెట్ల నడక మార్గం ద్వార మోకాళ్లపై తిరుమలకు చేరుకోవడం జిల్లాలోనే సంచనంగా మారింది.గౌరీ అనే మహిళ మోకాళ్లపై మొక్కులు తీర్చుకోవడం ఈ వార్త షోషల్ మీడియాలో వైరల్ అవుతుంది నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు.పలువురు ఆమెకు ప్రశంసలు కురిపించారు.స్పందించిన టీడీపీ జాతీయనేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

హత్యాయత్నం కేసులో నిందితులు అరెస్ట్

విశాలాంధ్ర-పీలేరు : హత్యాయత్నం కేసులో నిందితులను అరెస్టు చేశామని పీలేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి,ఎస్ఐ నరసింహుడు తెలిపారు.ఈ సందర్భంగా పీలేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పీలేరు మండలం పీలేరు పట్టణం కావాలిపల్లె కు చెందిన వైకాపా నాయకులు షేక్ షాకీర్, షబ్బీర్ అన్నదమ్ములతో పాటు మరో వ్యక్తి అదే గ్రామానికి చెందిన స్టోర్ గౌరయ్య చిన్న కుమార్తెను రెండేళ్లుగా ప్రేమ పేరుతో వేధిస్తున్నారని అప్పట్లో ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు కూడా చేశామని తెలిపారు. ఆడబిడ్డ విషయంలో కేసులు వద్దు అనుకున్న గౌరయ్య పెద్దమనుషుల ద్వారా ఒకరి జోలికి ఒకరు వెళ్లకుండా పంచాయతీలో తీర్మానం చేసుకున్నారని పేర్కొన్నారు. అయినా ఆ అమ్మాయిని వేధించడం ఆపలేదు ఇదే విషయమై రెండు రోజులుగా పోలీస్ స్టేషన్లో వివాదం కూడా నడుస్తుందని ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి గౌరయ్య కుమారుడు జ్ఞానేంద్ర తన అక్కను వేధింపులకు గురి చేయవద్దని వారితో చెప్పడంతో క్రోపోవృత్తులైన ఆవేశానికి లోనై షాకీర్, షబ్బీర్ మరో వ్యక్తి రెచ్చిపోయి జ్ఞానేంద్రను తీవ్రంగా కత్తి తో దాడి చేసి త్రీవంగా గాయపరిచ్చారని తెలిపారు.దీంతో అపస్మార్క స్థితిలో ఉన్న జ్ఞానేంద్రను స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అప్పటికే పెద్ద ఎత్తున తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఆసుపత్రి వద్దకు భారీగా చేరుకోవడంతో పీలేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి నిందితులను అరెస్టు చేసి తీరుతామని వారికి చెప్పడంతో వెనుతిరిగారని తెలిపారు. దీంతో పీలేరు సీఐ మోహన్ రెడ్డి హత్యాయత్నం చేసిన షేక్ షాకీర్, షేక్ షబీర్లను అరెస్టు చేయడం జరిగిందని మారో వ్యక్తి పరారీలో ఉన్నారని తెలిపారు అతన్ని కూడా వెంటనే అరెస్టు చేస్తామని పీలేరు సీఐ మోహన్ రెడ్డి వెల్లడించారు.

మిట్స్ విద్యార్థులు మైసూర్ కేన్స్ టెక్నాలజీకి ఎంపిక

విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో రెండవ మూడవ సంవత్సరము చదువుతున్న20 మంది మైసూర్‌లోని కేన్స్ టెక్నాలజీస్ ఇండియా లిమిటెడ్‌లో ఇంటర్న్‌షిప్‌కు ఎంపిక అయి నట్లు మరియు అందులో పాల్గొయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఈ ఇంటర్న్‌షిప్ సమయంలో విద్యా ర్థులు కేబుల్ మ్యానుఫ్యాక్చరింగ్, ప్రింటెడ్ సర్క్యూటే బోర్డు నాణ్యత పరీక్షలలో పని చేస్తారని ఆయన అన్నారు. ఈ విద్యార్థులు 45 రోజుల పాటు ఈ ఇంటర్న్షిప్ లో పాల్గొంటారని ఆయన అన్నారు. ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి మరియు ఎగ్జిక్యూటివ్ డైరె క్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ పవన్ అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.

విజయ భారతి పాఠశాలలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-మదనపల్లి : స్వచ్ఛంధ రక్తదాన నిత్య సేవకుడు మదనపల్లె యూత్ కరాటే క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ ఏ.ఆర్. సురేష్‌ను కొనియాడిన విజయభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతుమదనపల్లె యూత్ కరాటే క్లబ్ ఆద్వర్యంలో రక్తదాన శిబిరం, రక్త వర్గీకరణచిన్ననాటి నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నత స్థానానికి చేరుకోవడానికి అలుపెరగని కృషి చేస్తున్న శ్రమజీవి, మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఏ.ఆర్.సురేష్ అంటూ విజయభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూ ల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు కితాబునిచ్చారు. కరాటే గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్.సురేష్ ఆద్వర్యంలో యూత్ కరాటే క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరం, రక్త వర్గీకరణకు కార్యక్రమానికి విజయభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.సేతు ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రక్తదాన కేంద్రం ఇన్‌చార్జ్ డాక్టర్ బి.భార్గవ్, డాక్టర్ లీలావతి, యూత్ కరాటే క్లబ్ కార్యదర్శి ఎం మణి సాయి, వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్ శివ,కామ్రేడ్‌క్రిష్ణమూర్తి, వికలాంగుల సంఘ అధ్య క్షులు మౌలాలి , కరాటే రమణ, కరాటే సీనియర్ బ్లాక్ బెల్ట్ టి మహేశ్వర, షేక్ మీస్బా, అనిత్ కృష్ణ, నితిన్ సాయి పాల్గొన్నారు.

పీలేరు ఇన్చార్జి ఈవో గఫూర్ అధికార దుర్వినియోగంపై విచారణ జరపండి

జిల్లా కలెక్టర్‌కు, డిపిఓకు ఫిర్యాదు చేసిన సర్పంచ్ హబీబ్ భాషా

విశాలాంధ్ర- పీలేరు : పీలేరులో తిరుపతి మార్గంలోని ఓ ప్రముఖ ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్ ను మభ్యపెట్టి సెలవులో వున్న పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా కు మతిస్థిమితం లేనట్లు పత్రాలు తయారు చేయించి ఎంపీడీవో కు ఫిర్యాదు చేశారంటూ కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని రికార్డులు కూడ తారుమారు చేసినట్లు పీలేరు సర్పంచ్ ఎస్.హబీబ్ బాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు తన వ్యక్తిగత కారణాల వలన గత సంవత్సరం గత సంవత్సరం అక్టోబర్ 4వ తేదీ నుండి ప్రస్తుత సంవత్సరం సెప్టెంబర్ ఆరో తేదీ వరకు విడతలవారీగా సెలవులు పెట్టడం జరిగిందని తెలిపారు. పీలేరు పంచాయతీ కార్యదర్శుల ఎస్ఏ గఫూర్ ఈ ఏడాది జూన్ మాసం 18వ తేదీన తన అనుమతి లేకుండానే తనకు తెలియకుండానే ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు మానసిక వ్యాధితో బాధపడుతున్నానని మరి ఒత్తిడికి గురవుతున్నానని రిపోర్ట్ తీసుకొని పీలేరు ఎంపీడీవో ఎంపీడీవోకు సమర్పించడం జరిగిందని తెలిపారు ఈ విషయంగా తిరుపతి రోడ్డులోన ఓ ప్రైవేట్ హాస్పిటల్ వారిని తను స్వయంగా సంప్రదించగా ఇన్చార్జ్ గతంలో నేను సర్పంచ్ గా విధులు నిర్వహించినప్పుడు నిధులు అన్యాక్రాంతం అయ్యాయని తాను విదేశాలకు వెళ్ళిపోతున్నానని చెప్పి తన మీద లేనిపోని తప్పుడు ఆరోపణలు చేసి ఎంపీడీవోకు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని తాను విధుల్లో ఉన్న రెండున్నర సంవత్సరాల కాలవ్యవధిలో ఆడిట్ రిపోర్టు తన దగ్గరే ఉందని సక్రమంగా తన విధులను నిర్వహించానని తెలిపారు ఈఓ ఎస్ఎ గాఫూర్ వారు చేసిన పొరపాట్లు మరియు చేసిన విధుల దృనియోగాన్ని నాపై మోపాలని ప్రయత్నం చేస్తున్నారని రికార్డులు తారుమారు చేసి తనపై ఆరోపాలు చేయాలని చూస్తున్నారని ఈ విషయంగా జిల్లా కలెక్టర్ కు స్వయానా తాను వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

సీఎం, డిప్యూటీ సీఎంల ఫోటోలు అందజేత

విశాలాంధ్ర-రామసముద్రం : మండలంలోని మూగవాడి సచివాల యంలో గురువారం ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే ఫోటోలను తెలుగుదేశం నాయకులు అధికారులకు అందజేశారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాసంకల్పన ప్రారంభమైందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మదనపల్లి శాసన సభ్యులు షాజహాన్ భాష ఫోటోలను ఏర్పటు చేయ్యడం శుభ పరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మూగవాడి పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు శివారెడ్డి, పెద్దరెడ్డెప్పరెడ్డి ,అమరప్ప,ఆనంద గౌడు,బాబుసాబ్, పెద్ద ఆనంద గౌడు,మంజు,లోకేష్ సయ్యద్ మునిరామిరెడ్డి పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన మండల నాయకులు మంత్రి శివారెడ్డి

విశాలాంధ్ర - సుండుపల్లె : గురువారం అమరావతి సచివాలయంలోని ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించిన వెనుకబడిన తరగతుల బీసీ సంక్షేమం ఈడబ్ల్యూఎస్ సంక్షేమం చేనేత మరియు టెక్స్టైల్స్ మంత్రి సవితను అలాగే రవాణా శాఖ మంత్రి రాయచోటి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డిని మంత్రి శివారెడ్డి తోపాటు అన్నమయ్య జిల్లా కురవసంఘం నాయకులు మంగిర సురేష్ కుమార్, మహేష్ రాజులు కలసి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్మోహనరాజు ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబును కలిసిన ఓబులాపురం రాజశేఖర్

విశాలాంధ్ర-బద్వేల్ : 2019 తెలుగు దేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఓబులాపురం రాజ శేఖర్ గురువారం సచివాలయం లోని సీఎం సాంబార్లో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రం ఇక నుంచి అభివృద్ధి ప్రదం ప్రయాణి స్తుందని అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు నాయుడు గారి పాలనలోనే సాధ్యమని అన్నారు.

మొక్కును చెల్లించుకున్న టిడిపి నేత

విశాలాంధ్ర-అట్లూరు: రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒక సునామీని సృష్టించే విధంగా 163 సీట్లు దక్కించుకోవడం కూటమి విజయ ఢంకా మ్రోగించడం ఎంతో శుభ పరిణామమి అట్లూరు మండలం ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య శిష్యుడు టిడిపి నేత పాత అట్లూరు ఈశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు ఎన్నికైన సందర్భంగా అట్లూరు నుండి బయలుదేరి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తలనీలాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అరాచక పాలన తో ప్రజలు విసిగించిపో యారని కూటమి ప్రభుత్వంతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగలదన్నారు.

ప్రభుత్వం మారిన ఆగసి ఇసుక అక్రమ రవాణా

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రభుత్వం మారిన ఆగకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తూ కోట్ల రూపాయలు ఇసుకాసురులు సంపాదిస్తున్నారని హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కరుణాకర్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుక మాఫియాపై మారిన ప్రభుత్వం ప్రొద్దుటూరులో ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని, నూతనంగా ఏర్పాటుకాబడిన ప్రభుత్వంలో ఉన్న రాజకీయ నాయకులకు, ఇసుక మాఫియా మధ్య లోపాయకారి ఒప్పందం ప్రకారం ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇసుకను అడ్డుకుంటున్న రెవెన్యూ సిబ్బందిపైనే ఇసుక మాఫియా వారు బెదిరిస్తుంటే ఉన్నతాధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంపాదనే ధ్యేయంగా కొంతమంది అవినీతికి అలవాటు పడిన అధికారులు ప్రొద్దుటూరుకు బదిలీపై రావడానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ప్రొద్దుటూరులో ఉన్న మట్కా, గ్యాంబ్లింగ్, బెట్టింగ్, ఇసుక మాఫియాను పారద్రోలి అవినీతి, అక్రమాలు లేని ప్రొద్దుటూరును ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలని లేకుండా తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు.

టీడీపీ అధ్యక్షునికి సన్మానం

విందులో పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని టి. చౌదరవారిపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న గుండాపురం గ్రామంలో ఇస్లాం విందులో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అందులో భాగంగానే తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి కి ఆ గ్రామానికి చెందిన దూదేకులు, ముస్లిం సోదరులు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షునికి ఘనంగా సన్మానం చేపట్టారు. తెలుగుదేశం పార్టీని మండలంలో బలోపేతం చేసి పుట్టా సుధాకర్ యాదవ్ గెలుపుకు ఆయన కృషి చేశాడని సుబ్బారెడ్డి నీ సేవను గుర్తించి పార్టీ అభిమానులు పూలమాలలు సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు పుట్టా అభిమానులు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సార్వత్రిక ఎన్నికలలో మైదుకూరు తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పుట్టా సుధాకర్ యాదవ్ ను మఠం ప్రజలు అందరు అభిమానించి ఆయనను గెలిపించడం అభినందనీయం ఉందని ప్రతి ఒక్కరికి అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని తనను ప్రత్యేకం గా పిలిపించి సన్మానం చేయడం అభినందనీయ మన్నారు. ఎమ్మెల్యే రాగానే ప్రతి మండలాన్ని కార్య కర్తలు, నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి అభివృద్ధి ప్రణాళి కలపై శ్రీకారం చుట్టేందుకు సిద్ధం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామసుబ్బారెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు సన్న పూరి శ్రీను, శివ యాదవ్, మాజీ సర్పంచ్ చెవుల వెంకటేశ్వర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంప్‌లు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండల పరిధిలోని ఆయా గ్రామ రెవెన్యూ పంచాయతీల వారీగా వాతావరణ పరిస్థితులను బట్టి ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించి పేద ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని, అలాగే అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు విక్రయించే దుకాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుట నాగరాజు ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు మండల డిప్యూటీ తహసీల్దార్ సాయినాథ్ రెడ్డికు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల వారీగా వాతావరణ పరిస్థితులను బట్టి పేద ప్రజలు ఎలాంటి అనారోగ్యాల పాలు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం సంరక్షించే బాధ్యత ప్రభుత్వం మీద ఉందని, అయితే అక్షరాస్యత లోపం ఉన్న సాధారణ ప్రజానీకాన్ని ఆసరాగా చేసుకొని మండలంలోని కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ వైద్య సంస్థల నిర్వాహకులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా చికిత్స చేయడమే కాకుండా డ్రగ్ ఇన్స్పెక్టర్ నుండి పర్మిషన్ లేకుండా ఔషధ మందులు ఎక్కడపడితే అక్కడ జనరల్ స్టోర్‌లతో సహ అధిక ధరలతో విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. అలాగే ప్రైవేటు ఎరువులు, విత్తనాల దుకాణం వారు కూడ అగ్రికల్చర్ ఆఫీసు వారి అనుమతి లేకుండా నిబంధనలను అతిక్రమించి ఇష్టానుసారంగా ఎలాంటి రసీదులు ఇవ్వకుండానే రైతులను మభ్యపెడుతూ అధిక ధరలతో ఇబ్బంది పెడుతున్నారని, తద్వారా రైతు ఆత్మహత్యలు ఎక్కువ జరుగుతున్నాయని ఇప్పుడున్న ప్రభుత్వంలో తక్షణమే చర్యలు చేపట్టి రెండు రకాల సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. స్పందించిన డిప్యూటీ తహసీల్దార్ సాయినాథ్ శర్మ తక్షణమే ఈ సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించిపరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు నారాయణ, మహబూబ్ బాషా, పురుషోత్తం, రసూల్ బీ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కౌన్సిలర్లపై దాడి దురదృష్టకరం

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటిలో వైఎస్ఆర్ సిపి కౌన్సిలర్లపైన దాడి చేయడం దురదృష్టకరమని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రశాంత వాతావరణానికి అలవాటుపడ్డ రాయచోటి ప్రజలకు ఈ రకమైన దాడులు చేసి భయాందోళనలకు గురిచేయడం సరైన పద్ధతి కాదని ఆయన గురువారం ప్రకటన ద్వారా పేర్కొన్నారు .బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు ఇలాంటి ఘటనలు జరగనీయకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. అధికారమనేది ఎవ్వరికీ శాశ్వతం కాదన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడూ ఎవ్వరిపైనా కక్షపూరిత రాజకీయాలు చేయలేదన్నారు. మున్సిపల్ 4 వ వార్డు కౌన్సిలర్ కొలిమి హరూన్ బాష ఇంటి పైకి వచ్చి దాడికి దిగి, భయబ్రాంతులకు గురిచేయడం, వాళ్ళ వాహనాన్ని ధ్వంసం చేయడం అరాచక చర్యగా అభివర్ణించారు. అలాగే 7 వ వార్డు కౌన్సిలర్ భర్త ఇర్ఫాన్ ను కత్తితో పొడిచి తీవ్రంగా గాయ పరచడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. కత్తిపోట్లకు గురైన ఇర్ఫాన్ ప్రస్తుతం కడపలో చికిత్స పొందుతున్నారన్నారు. దాడులు చేయడమే కాకుండా రాబోయే రోజుల్లో ఇలాంటి దాడులు మరిన్ని చేస్తామంటూ వైసీపీ నాయకుల ఇండ్ల ఎదుటనే ప్రత్యక్షంగాను, ఇటు ఫోన్లలోబెదిరిస్తుండడం చాలా దురదృష్ట కరమన్నారు. ప్రజా స్వామ్యంలో ఎవరికి నచ్చిన పార్టీకి సపోర్ట్ చేసివుంటారు, వాళ్లపైన దాడి చేయడం ఎంతవరకు సమం జస మన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసింది నేనని, నాపై పగ,కక్ష్య తీర్చుకోవాలన్న భావన వున్న వారు తనపైన నేరుగా తీర్చుకోవాలే కానీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు నిలిచిన నాయకులు, కార్యకర్తల జోలికి వెళ్లి, దాడులు చేసి, భయబ్రాంతులకు గురిచేయడం సరైన పరిణామం కాదన్నారు. పోలీసు అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకుని, భవి ష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత తీసుకోవాల న్నారు. ప్రస్తుతం తాను విజయ వాడలో వున్నానని, త్వరగా రాయచోటికి చేరుకుని బాధితులను కలిసి అండగా నిలుస్తానని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

.. వాటర్ ట్యాంక్

(మొదటి పేజీ తరువాయి) వైఎస్ వివేకానంద రెడ్డి, కడప జిల్లా పరిషత్ చైర్మన్ సురేష్ బాబు, అప్పటి శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి, బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి సభ్యు లు బిజినేముల రామసుబ్బారెడ్డి, మండల అధ్యక్షులు సోమిరెడ్డిపల్లి బాల గురమ్మ ఆధ్వర్యంలో జరిగిన వాటర్ ట్యాంక్ ప్రారంభం జరిగిందని శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్ ని మరమ్మత్తుల పనులు చేసేందుకు చూడాలని ప్రజలు కోరుతున్నారు.

..ఎమ్మెల్యే సమీక్ష

(మొదటి పేజీ తరువాయి) విభాగంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకు న్నారు. పట్టణంలో ప్రజలకు ప్రతిరోజు త్రాగునీరు అందించాలని ఏమి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఇప్పటి నుండి అయినా అధికారులు మారాలని ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. మున్సిపల్ కూరగాయల మార్కెట్ ఆధునీకరణ పనులు, అభివృద్ధి పనులు ఎక్కడ ఆగవని తెలిపారు. పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న వారు ఇతర శాఖల్లో విధులు నిర్వహించకూడదని, వారంతా పారిశుద్ధ్య విభాగాల్లో చేరేలా చూడాలని కమీషనర్కు ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇంజనీర్ సాయికృష్ణప్ప, డీఈ దస్తగిరి, ప్రభాకర్, రమణ, ఏఈలు దస్తగిరి రెడ్డి, ఉమామహేశ్వరి, బ్యాలా, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వివిఎస్ ముక్తియార్, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వరదకు స్వామి విగ్రహాన్ని అందిస్తున్న సాయికుమార్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా 6వ సారి ఎన్నికైన నంద్యాల వరదరాజుల రెడ్డిని గురువారం పీ.వీ.ఎస్ సాయికుమార్ కుటుంబ సమేతంగా కలిసి వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు. ప్రొద్దుటూరుకు చెందిన ప్రముఖ వ్యాపారి పీవీఎస్ సాయికుమార్ సతీమణి సాయిలక్ష్మి, కుమారుడు సాయి సృజన్‌లు గురువారం ఉదయం ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డికి స్వగృహంలో కలిసి వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని అందజేశారు. అనంతరం కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డిని పీవీఎస్ సాయికుమార్ కుటుంబసమేతంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

పుత్త చైతన్య రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కమలాపురం ఎమ్మెల్యే యువ నాయకులు ప్రజాబలం ఉన్న నాయకుడు పుత్త చైతన్య రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కడప జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు 18 డివిజన్ ఇంచార్జ్ రెహమాన్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కమలాపురం నియోజకవర్గంలో. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజల పక్షాన నిలబడి ఎన్నికల్లో విజయం సాధించిన మా పుత్త చైతన్య రెడ్డికి మంత్రి పదవిలో చోటు ఇవ్వాలని ఆయన కోరారు. అదే క్రమంలో ప్రజలు చంద్రబాబు నాయుడుకి పట్టం కట్టారు అన్నారు. కమలాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని ఓడించేందుకు ఎన్ని కుట్రలు పండిన తిప్పి కొట్టి కమలాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం జెండాను ఎగరవేశారని అన్నారు ఇటువంటి నాయకుడికి మంత్రి పదవిలో చోటిస్తే పార్టీ ప్రతిష్టకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ క్యాడర్ను అతలాకుతలం చేసినప్పటికీ అందరిని ఒక తాటిపై తీసుకొచ్చి నియోజక వర్గం లో విజయం చేకూర్చారని ఆయన అన్నారు. మరింత అభివృద్ధి చెందాలంటే కమలా పురం నియోజకవర్గం నుండి గెలుపొందిన పుత్త చైతన్య రెడ్డికి మంత్రి పదవిలో చోటు ఇవ్వాలని ఆయన అన్నారు.

అసత్య ప్రచారాలు నమ్మొద్దు

ఎంఎల్ఏ ఆర్.మాధవి, ఆర్. శ్రీనివాస రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గురువారం ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికల్లో పతాక శీర్షికల్లో వచ్చిన రాజారెడ్డి వీధి సమీపంలోని పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న పోలీస్ డిపార్ట్మెంట్ స్థలంలో మీకు 4 మాకు 4 రూములు అని వైస్సార్సీపీ టీడీపీ నాయకులు పంచుకున్నట్లు వచ్చిన వార్తను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇది అవాస్తవం చట్ట వ్యతిరేకంగా లీజు పొందడమే కాకుండా టౌన్ ప్లానింగ్ విభాగంతో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన ఆ భవనాలపై చర్యలు తీసుకొమ్మని ఆదేశించినదే మేము అలాంటిది మేము వారితో కుమ్మక్కై చెరిసగం పంచుకుంటామా?మేమెప్పటికీ ఇలాంటి అవినీతి కార్యక్రమాలకు పాల్పడం. మా లక్ష్యమే కడప నగరంలో అన్యాక్రాంతమైన (ప్రయివేటు వ్యక్తులు ఆక్రమించుకున్న) ప్రభుత్వ స్థలాలను తిరిగి ప్రభుత్వానికి చెందేలా చేయడమే. ఇప్పటికే సంభం దిత అధికారులకు ఆదేశాలు సైతం ఇచ్చాము నగరంలోని అన్ని ప్రభుత్వ స్థలాలలో ఇది ప్రభుత్వ భూమి అని బోర్డ్స్ పెట్టమని కోరాము. కావున నగరప్రజలకు మా విజ్ఞప్తి ఏమంటే ఒక ఉన్నత రాజకీయ కుటుం బంనుంచి వచ్చాము మేమెప్పుడూ అవినీతి చేయం, అవినీతిని పొచ్చహించము విలువలతో కూడిన రాజకీయాలే చేస్తామని మాపై వచ్చే అసత్య వార్తలను నమ్మవద్దని మీరు మాపై పెట్టుకొన్న నమ్మకాన్ని కాపాడుకొంటామని మాటిస్తున్నాము.

ఆర్టీసీ బస్టాండ్ వద్ద మెరుగైన పరిశుభ్రత చర్యలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆర్టీసీ బస్టాండ్లో పరిశుభ్రత ప్రమాణాలను పెంపొందించేందుకు చురుకైన చొరవతో, పారిశుద్ధ్య ఏర్పాట్లను గణనీయంగా అప్గ్రేడ్ చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. గుల్పర్ మెషీన్లు, జేసీబీలు, ట్రాక్టర్లు మరియు జెట్టింగ్ మెషిన్తో సహా ప్రత్యేక పరికరాల విస్తరణతో పాటు మలేరియా కార్మికుల మద్దతుతో సౌత్ జోన్ శానిటరీ వర్కర్ల సమిష్టి కృషిని ఇటీవలి కార్యక్రమం జరిగింది. మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డా॥ ఎం. చంద్రశేఖర్ యొక్క అప్రమత్తమైన పర్యవేక్షణలో, ఈ ప్రయత్నాలు గతంలో అపరిశుభ్రమైన పరిస్థితులను పరిశుభ్రత మరియు సమర్థత యొక్క నమూనాగా మార్చడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ప్రమేయం ఉన్న అందరి సహకార ప్రయత్నాలు బస్టాండ్ ఇప్పుడు కఠినమైన పారిశుధ్య ప్రోటోకాల్లకు కట్టుబడి ఉందని నిర్ధారిస్తుంది, ఇది ప్రయాణికులు మరియు సందర్శకులందరికీ సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడానికి లక్ష్యం పని చేస్తున్నము.

వారసత్వ పరిరక్షణకు దిక్సూచి 'మన చరిత'

బులెటిన్ను ఆవిష్కరించిన వైవీయూ వీసీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : మన జిల్లా సంస్కృతి, వారసత్వ పరిరక్షణతో పాటు పర్యాటకాభివృద్ధికి చరిత బులెటిన్ దిక్సూచి లాంటిదని యోగి వేమన విశ్వవిద్యాల యం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. భారత జాతీయ కళా సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) ఆధ్వర్యంలో గురువారం ఆయన మన చరిత బులెటిన్ ను ఆవిష్కరించారు. నగరంలోని మానస ఇన్ సమావేశ మందిరంలో ఇంటాక్ కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి మాట్లాడుతూ మన జిల్లాలో ఘనమైన వారసత్వ ప్రదేశాలు చారిత్రక కట్టడాలు విలక్షణమైన సంస్కృతి సంప్రదాయాలు ఉన్నాయన్నారు. వీటి పరిరక్షణకు ప్రభుత్వంతో పాటు ఇంటాక్ లాంటి సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయ మన్నారు. వారసత్వ సంపదను రక్షించుకోగలిగితే జిల్లా పర్యాటకంగా కూడా అభివృద్ధి చెంది ప్రభుత్వానికి ఆదాయం రావడంతో పాటు యువతకు ఉపాధి అవకాశా లు మెరుగు పడతాయన్నారు. సభకు అధ్యక్షత వహించిన కె.చిన్నపరెడ్డి మాట్లాడుతూ జిల్లా వారసత్వ సంపద సంస్కృతి సంప్రదాయాల రక్షణ విషయంలో ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించడంతో పాటు ఈ యజ్ఞంలో అందరినీ భాగస్వాములను చేసేందుకు ఈ బులెటిన్ కు రూపకల్పన చేశామన్నారు. ఇంటింటా ఇంటాక్ నినాదంతో ప్రతి ఇంటా మన చరిత ఉండేలా రచనలకు శ్రీకారం చుడుతున్నా మన్నారు. సభ్యత్వం పెంచుకోవడంతో ముందడుగు వేయగ లమన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంటాక్ ను జిల్లా నలుమూలల విస్తరింప చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వైవీయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్.ఈశ్వర రెడ్డి మాట్లాడుతూ మన ఘనమైన సంస్కృతి సంప్రదాయాలతోనే మన దేశం విశ్వ గురువుగా నిలుస్తోందన్నారు. వారసత్వ రక్షణ బాధ్యతను హెరిటేజ్ క్లబ్బుల ద్వారా రేపటి పౌరులకు అందజేయాలని సూచించారు. సంస్థ పూర్వ కన్వీనర్ ఎస్. ఎలియాస్ రెడ్డి మాట్లాడుతూ మన చరితకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. లయన్ ఖాసింఖాన్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా జిల్లాలోని వారసత్వ సంపద విశేషాలను చరిత ద్వారా అందరికీ చేరువ చేయాలని సూచించారు. వాసవి గ్రాఫిక్స్ అధినేత లయన్ పి.వి.రమేష్, ఇంటాక్ కో కన్వీనర్ పి.వి. సుబ్బారెడ్డి, లయన్ పోతుల వెంకటరామిరెడ్డి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా బులెటిన్ విడుదలకు సహకరించిన వాసవి గ్రాఫిక్స్ అధినేత లయన్ పి.వి. రమేష్ తో పాటు బాలగొండ గంగాధర్, ఎద్దుల చిన్నప్పరెడ్డి, సగళా బాలకృష్ణ, కొత్తాస్ కుమార్, గౌరీ శంకర్, తాహిర్, మయూరా వెంకటేష్ వర్మ తదితరులను వైవీయూ వీసీ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు బోగాల కొండారెడ్డి, కె. రాఘవేంద్ర వర్మ, కొండూరు జనార్ధన రాజు, జోజిరెడ్డి, సంజీవరెడ్డి, గురుమోహన్ రెడ్డి, సుబ్బారెడ్డి, డాక్టర్ పుత్తా బాలి రెడ్డి, రాణి, మంజుల రెడ్డి, భారవి పాల్గొన్నారు.

ఘనంగా రెవెన్యూ దినోత్సవం

-సేవలకు పునరంకితమవుదాం : తాహసీల్దార్ సౌజన్యలక్ష్మీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మండల తాహసీల్దార్ సౌజన్యలక్ష్మీ సారధ్యంలో గురువారం రెవెన్యూ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రెవెన్యూ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి పునరంకితమవుదామని అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ప్రతినబూనారు. అనంతరం ఉత్తమ సేవలందించిన సీనియర్ రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బందిని అభినందించారు. అలాగే ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా తాహసీల్దార్ సౌజన్య లక్ష్మీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారానే ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఉద్యోగులు , సిబ్బంది సంప్రదాయ దుస్తులు ధరించి ప్రత్యేకంగా కనిపించగా, తోరణాలు, రంగవల్లులతో కార్యాలయ ప్రాంగణం ఆకర్షించింది. కార్యక్రమంలో డిప్యూటీ తాహసీల్దార్లు రమణారెడ్డి, తేజస్విని, ఏఎస్ఓ చంద్ర ఓబుల్‌రెడ్డి, ఆర్ఐ విజయలక్ష్మీ, ఇతర ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాక్సినేషన్‌పై అవగాహన

విశాలాంధ్ర- సుండుపల్లె : గురువారం రాయవరం ఆరోగ్య కేంద్రం పరిధిలోని చీనేవాండ్లపల్లి మరియు పాలెంగడ్డ బీడీకి గ్రామలలో గురువారం డాక్టర్ శేఖర్ రెడ్డి వాక్సినేషన్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ప్రజలకు అవగాహనా కల్పిస్తూ. 60 సంవత్సరాలు పై బడిన వారు తప్పక టీకా వేయించుకోవాలని. షుగర్ వ్యాది తోబాధపడే వారు. పొగ తాగేవారు.టీబీ వ్యాడితో బాధపడే వారి కుటుంబ సభ్యులు. టీకావేసుకోవాలి.టీబీ వ్యాధి ఊపితితులకు మరియు శరీర ఇతర భాగాలలో గోర్లు మరియు వెంట్రుకల కు తప్ప ఏభాగాలకైనా వచ్చే అవకాశం ఉంది.ఈ టీకా కుడి చేతికి వేస్తారు. ఇది ముద్ర సూది. టీకా వలన ఎలాంటి ప్రమాద జరగదు. ఈ టీకా పుట్టిన వెంటనే వేస్తారు. మరియు 60 పైపడిన వారికీ మరొక సారి వేసుకుంటే వ్యాధినిరోధక శక్తి పెరిగి వ్యాది బారిన పడే అవకాశం తక్కువగా ఉంటుంది. కావున అందరు టీకా వేసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో వీర నారాయణ, ఎల్లమ్మ,ఆశాలు పాల్గొన్నారు.

వైఎస్సార్ విగ్రహాన్ని తొలగించాలన్న నిర్ణయం విరమించుకోవాలి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: యోగివేమన విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన దివంగతనేత వైఎస్సార్ విగ్రహాన్ని తొలగించాలన్న నిర్ణయాన్ని విరమించుకోవాలని ఏఐసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. వేంపల్లెలో గురువారం ఆయన విలేకరులతోమాట్లాడుతూ యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రాంగణం నుండి రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని తొలగించాలని కొందరు టిడిపి నాయకులు వీసీకి వినతి పత్రం సమర్పించడం శోచనీయమన్నారు. ఈ విగ్రహాన్ని దాదాపు 16 సంవత్సరాల క్రిందట నెలకొల్పారన్నారు. రాజశేఖర్ రెడ్డి ఈ విశ్వవిద్యాలయం వ్యవస్థాపకుడని .ఆయన మానస పుత్రిక ఈ విశ్వ విద్యాలయమన్నారు. ఫీజ్ రీయింబర్స్మెంట్,స్కాలర్ షిప్ తదితర పథకాల ద్వారా విద్యారంగానికి రాజశేఖర్ రెడ్డి ఎంతో సేవ చేశారని తెలిపారు..అటువంటి విద్యా దాన ప్రదాత అయిన రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని తొలగించాలనుకోవడం సమంజసం కాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు సరైన దిశానిర్దేశం చేయాలని విజ్ఞప్తిచేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందన్నారు. శుక్రవారం ఏరువాక పౌర్ణమి రానునడంతో రైతులను ప్రభుత్వం ఆదుకోవలసిన సమయమిదేనన్నారు. ప్రతి రైతుకు ఏటా రూ. 20వేల ఆర్థిక సహాయం చేస్తామని టిడిపి తన ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొందన్నారు. మాటమీద నిలబడి రైతులకు, కౌలురైతుల కు వెంటనే రూ.20వేల ఆర్థిక సాయం అందించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోందని తెలిపారు. మానవ హక్కుల కమీషన్ తదితర ప్రభుత్వ కార్యాలయాలను రాయలసీమ ప్రాంతం నుండి అమరావతికి తరలించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు.ఇది సమంజసం కాదన్నారు. ఇది ప్రాంతీయ విద్వేషాలకు దారితీస్తుందని వెల్లడించారు. ఈ ఆలోచన వుంటే వెంటనే ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు.